జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 11 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 126 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్డ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 15 నుంచి ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులు

### ఉద్యోగులతో భేటీలో సిఎస్ నిర్ణయం

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) హెల్త్ కార్డులను జులై 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం

మిగతా1 2లో..

## ఫీజు బకాయిలపై విద్యార్థుల ధర్నా

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజాభవన్‌ను ముట్టడించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలంటూ వామపక్ష విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా ప్రజాభవన్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవటం లేదని, వేలాది మంది విద్యార్థుల

మిగతా 2లో..

# ఇరాన్‌పై అమెరికా మిస్సైల్ దాడులు

### అణు కేంద్రం వద్ద పేలిన భవనం

టెహ్రాన్,జూలై10(ప్రజాజ్యోతి): అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జూన్‌లో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో ఉద్రిక్తతలు మళ్లీ యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. గురువారం అమెరికా,



ఇరాన్‌లు పరస్పరం దాడులు చేసుకున్నాయి. గురువారం తెల్లవారుజామున ఇరాన్‌లోని అణు విద్యుత్ కేంద్రం బుషెహర్ ప్లాంట్‌పై అమెరికా మిస్సైల్ దాడులు చేసింది. దీంతో అణు ప్లాంట్ ఆవరణలోని ఓ భవనం దెబ్బతింది. అమెరికా మిస్సైల్ దాడి చేసిన వెంటనే ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు వెంటనే స్పందించి ఎదురుదాడి చేశాయి. పరస్పర దాడుల కారణంగా ఆ ప్రాంతం మొత్తం పేలుళ్ల శబ్దాలతో హోరెత్తింది. ఇరాన్ అణు విద్యుత్ కేంద్రం ఉన్న 'బుషెహర్' ప్రాంతంతో పాటు చోగడక్, బందర్ అబ్బాస్, వ్యూహాత్మక ఓడరేవు ఉన్న కొనారక్ ప్రావిన్స్‌లలో భారీ పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. బుషెహర్ నగర శివార్లలోని మిలిటరీ ప్రధాన కార్యాలయంపై కూడా మిస్సైల్ దాడి జరిగింది. గడిచిన 48 గంటల్లో ఇరాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 170కి పైగా సైనిక స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న ఇరాన్‌ను దెబ్బతీసేందుకే ఈ చర్యలు ఈ దాడులు చేస్తున్నట్లు అమెరికా స్పష్టం చేసింది.



# కాంగ్రెస్ ప్రచారాసభగా రైతు ఆశీర్వాద సభ

- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం
- తెలంగాణలో 20 ఎంపి సీట్లు గెలిపిస్తే రాహుల్ ప్రధాని
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు
- కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కివేస్తా
- బావామర్దులు కలసి ఊరుమీద పడి తిరుగుతున్నారు
- కేసీఆర్‌ను ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేసేశాం
- మధిర రైతు ఆశీర్వాద సభలో భరోసా నిధులు విడుదల
- సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు
- మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- రైతు పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం,జూలై10: ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా..ఎన్నికల ప్రచార సభగా మారింది. రాహుల్‌ను ప్రధానిని చయేయడమే తమ లక్ష్యమని సిఎం రేంవత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 20 పార్లమెంట్ సీట్లు గెలిపించాలని, దీంతో రాహుల్‌ను ప్రధానిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని కూడా రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు. 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని.. ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం.

మిగతా 12లో..

## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

### డిప్యూటీ సీఎం అభ్యర్థనతో సీఎం రేవంత్ అంగీకారం

ఖమ్మం,జూలై10(ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు

మిగతా 2లో..

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

### హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కేసీఆర్
### హుజూర్‌నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



నల్లగొండ,జూలై10(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వ పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్

మిగతా 2లో..

## సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

### హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
### ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
### ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు

మిగతా 2లో..

## అబద్ధాలకు పేటెంట్ రేవంత్

### ఖమ్మం సభలో అబద్ధాలతో మభ్య పెట్టారు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైందని నిలదీసారు. రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా అని అన్నారు. ఎందుకంత ఆవేశం,

మిగతా 2లో..

## ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

### ఈగిల్ ఫోర్స్ దాడిలో వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): బాలానగర్‌లోని ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ ఫోర్స్ టీం శుక్రవారం బట్టబయలు చేసింది. స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఆకాష్ అనే వ్యక్తిని ఈ టీం అరెస్ట్ చేసింది. అతడి ద్వారా మరో 29 మంది గంజాయి వినియోగదారులను అదుపులోకి తీసుకుంది. వీరందరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. దీంతో వారందరికీ పాజిటివ్ వచ్చింది. అలాగే 29 మంది నుంచి 17.8 గ్రాముల గంజాయిని ఈగల్ ఫోర్స్ టీం స్వాధీనం చేసుకుంది. రూ.500కు 5 గ్రాముల చొప్పున ఈ ముఠా

మిగతా 2లో..

# చెక్ పడేనా?

### ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు
### ప్రత్యేక దృష్టి పెట్టిన నగర పోలీసులు
### అత్యాధునిక సాంకేతికతతో అరికట్టే చర్యలు



హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నగర పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టీజీఐసీసీసీలో సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 80 క్రిటికల్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను

మిగతా 2లో..

## నిర్ణీత గడువులోగా సర్ ప్రక్రియ పూర్తిచేయాలి

### ఉప ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియపై పవన్ కుమార్ శర్మ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు(డిఇఓలు), ఓటరు జాబితా పరిశీలకులు

మిగతా 2లో..




## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

### హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్
### కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
### బీఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి



హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎత్తిపోతల పంచాయితీ !

కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బిఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్దం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి పోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని కూడా హరీస్ రావు అన్నారు. కేవలం ఎన్డీఎస్‌ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. కేవలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు కూడా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది. బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదీగాక ఎస్సారెస్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్ట్‌లను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని,మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16-46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించే నది. రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత-గోదావరిలో వినియోగయోగ్య మైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించు కోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటిమట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించ వచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు. గత వరద అనుభవాల ప్రకారం, సాంకేతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరాల కోసం అత్యసవర కార్యాచరణ సిద్దం చేయాలి. అదికూడా యుద్దప్రాతిపదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం కూడా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.

## అబద్దాలకు పేటెంట్ రేవంత్

మొదటిపేజీ తరువాయి..

అసహనంతో రగిలిపోతున్నారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్దాలతో కవర్ చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దన్నారు.. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదని హరీశ్‌రావు అన్నారు. గోదావరిలో నీరు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాల్సింది పోయి, భద్రాచలం మునుగుతదిన ఎలా చెబుతారని అన్నారు. గతంలో లేని ముప్పు ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.



# చెక్ పడేనా?




మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్‌పై నమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల్లో 99 శాతం రిపీటెడ్ వైలేషన్స్ ఉన్నట్లు వెల్లడించారు. తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై నిఘా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, లేన్ క్రమశిక్షణ పాటించక పోవడం వంటి ఉల్లంఘనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఓఆర్ఆర్‌పై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యలో వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపవద్దని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు. వాహనం ఏదైనా కారణంతో ఆగిపోతే వెంటనే 14449 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..



చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు. 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## దాడులు చేస్తున్నా కానరాని మార్పులు

### క్లౌడ్ కిచెన్ సెంటర్‌లో కాలం చెల్లిన పదార్థాలు దాడుల్లో గుర్తించిన అధికారులు

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ క్లౌడ్ కిచెన్‌లో కుళ్ళిపోయిన, గడువు ముగిసిన పదార్థాలతో వంటలు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో తేలింది. వరుస దాడులు చేస్తున్నా పరిస్థితుల్లో మార్పు కానరావడం లేదు. కొండాపూర్‌లోని 'రెబెల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే క్లౌడ్ కిచెన్ సెంటర్ నుండి ఓవెన్ స్టోరీ, బెహ్రూజ్ బిర్యానీ, ఫాసోస్, స్వీట్ ట్రూత్, వెండీస్, లంచ్‌బాక్స్ వంటి చాలా బ్రాండ్ల పేర్లతో ఆన్‌లైన్‌లో ఫుడ్ డెలివరీ చేస్తున్నారు. అయితే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ బృందం ఇక్కడ తనిఖీలు చేసింది. గడువు ముగిసిపోయిన పెరుగు ప్యాకెట్లను, గ్రేవీని అధికారులు గుర్తించారు. ఈ పాడైపోయిన పెరుగుతోనే కస్టమర్ల కోసం మజ్జిగ తయారు చేస్తున్నట్లు కనిపెట్టారు. కిచెన్ పరిసరాల్లోని వాష్ రూమ్‌లు/స్నానాల ప్రదేశాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ పనిచేసే సిబ్బందికి సంబంధించిన హెల్త్ సర్టిఫికెట్లలో మార్చినట్లు అధికారులు గుర్తించారు. అసలు మెడికల్ రిపోర్టులకు, వీరు చూపించిన సర్టిఫికెట్లకు అస్సలు సంబంధం లేదు. ఈ లోపాలు ఉన్నా... అక్కడ కొన్ని మంచి పద్ధతులు కూడా కనిపించాయి. వంటల్లో కృత్రిమ రంగులు వాడకపోవడం, వంట చేసేవాళ్లు హెయిర్‌నెట్లు ధరించడం, నూనె నాణ్యతను పరీక్షించడం వంటివి బాగున్నాయి. దీంతో పరిశుభ్రత రేటింగ్‌లో ఈ అవుట్‌లెట్‌కు 100కి 78 మార్కులు వచ్చాయి. అధికారులు గడువు ముగిసిన వస్తువులన్నింటినీ అక్కడికక్కడే పారవేయించారు. లోపాలన్నింటినీ తక్షణమే సరిదిద్దుకోవాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ల వ్యవహారంపై విడిగా విచారణ జరుపుతామని చెప్పారు. సైబరాబాద్ వ్యాప్తంగా హోటళ్లు, క్లౌడ్ కిచెన్లు, ఇన్‌స్టామార్ట్ గోడౌన్లు, కాలేజీ మెస్‌లలో సీఎంసీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. ఈ క్రమంలో మరికొన్ని ఘోరాలు బయటపడ్డాయి. రెయిన్‌బో విస్టాస్ రెస్టారెంట్లో ఎలుకల రెట్టలు, కుళ్ళిపోయిన పుట్టగొడుగులు దొరికాయి. మాదాపూర్ శ్రీ చైతన్య, నారాయణ కాలేజీల సెంట్రల్ కిచెన్ పరిసరాల్లో పిల్లి మలం, వీధి కుక్కలు తిరుగుతూ కనిపించాయి. గజులరామారం ఇన్‌స్టామార్ట్ గోడౌన్లో ఎక్స్‌పైరీ అయిపోయిన చీజ్, పెరుగు నిల్వ ఉంచారు. కొంపల్లి రిలయన్స్ స్మార్ట్ బజార్లో గడువు ముగిసిన ప్యాకెట్లు, పురుగులు పట్టేసిన సరుకులు కనిపించాయి. చాలా చోట్ల ఆహార పదార్థాలు తయారుచేసే సిబ్బందికి కనీస వైద్య ధృవీకరణ పత్రాలు లేకపోవడం లేదా గడువు ముగిసిపోవడం వంటి తప్పులు పదే పదే జరుగుతున్నట్లు అధికారులు మండిపడ్డారు.

## నిర్ణీత గడువులోగా సర్ ప్రక్రియ పూర్తిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. సర్ ప్రక్రియలో అత్యుత్తమ పనితీరును కనబరిచిన జిల్లాల ఎన్నికల అధికారులతో కమిషన్ మాట్లాడి, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను తెలుసుకుంది. ఆ వ్యూహాలను ఇతర జిల్లాలు కూడా అమలు చేసి, ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసి చేయాలని ఆదేశించారు. దనంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను ప్రతిరోజూ నిర్దేశిరచిన లక్ష్యాల ప్రకారం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి భారత ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దీంతో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను నిర్ణీత సమయంలో విజయవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది.

## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి..



మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు. హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

## సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

మొదటిపేజీ తరువాయి..

ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్

బీజింగ్,జూలై10(ప్రజాజ్యోతి): చైనా వైపు మరో రక్కసి తుఫాను దూసుకొస్తోంది. తూర్పు తీరంవైపు బావి తుఫాను వస్తోందని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుఫాను తీవ్రత అంతకంతకూ పెరుగుతున్న రీత్యా వాతావరణ శాఖ గురువారమే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శనివారం తుఫాను మొదట తైవాన్‌ను తాకి అనంతరం చైనాలోని ఫుజియన్, జెజియాంగ్ ప్రావిన్సుల్లో తీరాన్ని తాకనుంది. ప్రభావిత ప్రావిన్సుల్లో 40 సెంటీమీటర్ల వరకూ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు.రక్కసి తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. తీరానికి సమీపంలోని 17 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. 1.70 లక్షల మంది విపత్తు నిర్వహణ సిబ్బందిని సిద్ధంగా ఉంచింది. తీర ప్రాంతాలతో పాటూ బీజింగ్ వరకూ తుఫాను ప్రభావం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నమే రాజధాని బీజింగ్‌లో అధికారులు ఎమ్జర్జ÷న్సీని ప్రకటించారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. క్రీడాకార్యక్రమాలను వాయిదా వేశారు. ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు, గాలులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. తైవాన్‌లో కూడా హైఅలర్ట్ ప్రకటించారు.

## ఫీజు బకాయిలపై విద్యార్థుల ధర్నా

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్తుతో ఆయన ఆడుకుంటున్నారని ధర్నాకు దిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల సహా... ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల కట్టడికి చట్టం తేవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

## 15 నుంచి ఈహెచ్‌ఎస్ హెల్త్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నారు. ఈహెచ్‌ఎస్ అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశం కలగనుంది. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మరోవైపు ఈహెచ్‌ఎస్ హెల్త్ కార్డులను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని వారు పేర్కొన్నారు. హెల్త్ కార్డుల అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

మొదటిపేజీ తరువాయి..

గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించింది. పట్టుబడిన వారిలో 11 మంది సింగిల్ పేరెంట్ పిల్లలు కాగా మరో ముగ్గురు అనాథలు అని ఈ టీం వివరించింది. అలాగే ఫతేనగర్, ధూల్‌పేట్, నానక్‌రామ్‌గూడ ప్రధాన గంజాయి సరఫరా కేంద్రాలుగా ఉన్నాయని ఈ విచారణలో గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న 78 ఏళ్ల చంద్రమ్మ పరారీ ఉంది. ఇక పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈగల్ టీం వివరించింది. డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ కోసం హాట్‌స్పాట్లలో ఆకస్మిక దాడులు కొనసాగుతాయని ఈగల్ ఫోర్స్ స్పష్టం చేసింది. డ్రగ్స్ విక్రయంపై ఈ రోజు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు ఫిర్యాదు వచ్చింది. దీంతో ఈగల్ టీం ఈ ఆపరేషన్ చేపట్టింది.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ భూసేకరణ విభాగము, ఆదిలాబాద్
ఫారం-VII
(పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి

గెజిట్ నెం. P.N.U/s-11(1)/07-E/2026 తేది: 01.07.2026
కలెక్టర్ ఫైల్ నెం. జి1/328/2017 తేది: .06.2026
ఆర్డీఓ ఫైల్ నెం. బి/109/2017 తేది: .06.2026

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు ఆదిలాబాద్ గారి ఆదేశానుసారం ఆదిలాబాద్ జిల్లా/జైనథ్ మండలములోని భోరజ్ గ్రామములోని మొత్తము విస్తీర్ణము ఎ.22.32 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం పెన్ గంగా ప్రాజెక్టు మైన్ DL-16 కాలువ నిర్మాణము నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.ఇట్టి ప్రాజెక్ట్ ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 58 ఐ అండ్ సి ఎ డి (ఎల్.ఏ ఆర్ & ఆర్ ఏ/2) ఇట్టి ప్రాజెక్ట్ ప్రభుత్వం ఉత్తర్వుల శాఖ తేది: 25.07.2017 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టరల్-II మరియు -III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలములోని భోరజ్ గ్రామములోని మొత్తము విస్తీర్ణము ఎ.22.32 గుంటలు నిర్దిష్ట కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు, భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

షెడ్యూలు

గ్రామము : భోరజ్ మండలం : జైనథ్ జిల్లా : ఆదిలాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | బీట్ నెం | సర్వే విస్తీర్ణం | పట్టా/మెట్ట/తరి | ఎంజాయ్ మెంట్ | పట్టేదార్ పేరు | ఖాస్తు దారు/హక్కు దారు | చెట్లు/బోర్ వెల్/ఇతరములు |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2/2 | 2/C/1 | 1.03 | పట్టా మెట్ట | 0.06 | పొల్ల గంగమ్మ భర్త: ఆశన్న | కొప్పుల పెద్దలచ్చన్న తండ్రి : ఆశన్న | లేదు |
| 2 | | | | పట్టా మెట్ట | 0.15 | | కే.రాజన్న తండ్రి : ఆశన్న | |
| 3 | 2/2 | 2/D2 | | పట్టా మెట్ట | 0.22 | కొప్పుల గంగుబాయి భర్త: నర్సింలు (కొనుగోలు) | స్వంతం | లేదు |
| 4 | 14/2 | 14/G2 | 0.03 | పట్టా మెట్ట | 0.03 | పల్లరమేశ్ @రామయ్య తండ్రి: చంద్రన్న | స్వంతం | లేదు |
| 5 | 15/2 | 15/B1/1 | 2.17 | పట్టా మెట్ట | 1.10 | కూర్మ గంగమ్మ తండ్రి: ఆశారెడ్డి | స్వంతం | లేదు |
| 6 | | 15/D/1 | | పట్టా మెట్ట | 1.07 | అన్నదానం పోసూజి తండ్రి: గంగాధరయ్య | స్వంతం | లేదు |
| 7 | 16/2 | 16/B2 | 5.23 | పట్టా మెట్ట | 5.23 | కుంట పోసుబాయి భర్త: శివరెడ్డి | స్వంతం | లేదు |
| 8 | 19/2 | 19/B/1 | 5.08 | పట్టా మెట్ట | 1.02 | బదుగు అశోక్ తండ్రి : పోతన్న | స్వంతం | లేదు |
| 9 | | 19/B1 | | పట్టా మెట్ట | 1.12 | బదుగు పోచ్చరెడ్డి తండ్రి: చిన్నన్న | బదుగు అశోక్ తండ్రి: పోతన్న | లేదు |
| 10 | | 19/B/2 | | పట్టా మెట్ట | 1.12 | బదుగు పోచ్చరెడ్డి తండ్రి: పోతన్న | స్వంతం | లేదు |
| 11 | | 19/A | | పట్టా మెట్ట | 0.31 | మర్శెట్టి వెంకటి & బొలి శెట్టి ప్రవీణ్ కుమార్ (జాయింట్ పట్టా) | ఆర్శెట్టి వెంకటి తండ్రి: రాములు | లేదు |
| 12 | | | | పట్టా మెట్ట | 0.31 | | బొలిశెట్టి ప్రవీణ్ కుమార్ తండ్రి: రాములు | లేదు |
| 13 | 24/2 | 24/A | 0.14 | పట్టా మెట్ట | 0.14 | పల్లకిష్టు తండ్రి : నారన్న | స్వంతం | లేదు |
| 14 | 26/2 | 26/A3 | 3.30 | పట్టా మెట్ట | 1.07 | పొద్దుటూరి వారినాథ్‌రెడ్డి తండ్రి : కృష్ణరెడ్డి | స్వంతం | లేదు |
| 15 | | 26/1 | | పట్టా మెట్ట | 1.20 | కూర్మ వెంటయ్య తండ్రి : శేకన్న | స్వంతం | ఫెన్సింగ్‌బోరె 3&7.HP మోటర్/పైప్‌లైన్ |
| 16 | | 26/2 | | పట్టా మెట్ట | 1.03 | కూర్మగంగమ్మ @గౌరమ్మ భర్త : దేవయ్య | స్వంతం | లేదు |
| 17 | 55/2 | 55/A 2/1 | 4.14 | పట్టా మెట్ట | 0.07 | పొద్దుటూరి దేవరెడ్డి తండ్రి : కిష్టారెడ్డి | స్వంతం | లేదు |
| 18 | | 55/B1 | | పట్టా మెట్ట | 1.36 | పసుపు స్వరూప భర్త: దీలీప్‌రెడ్డి | స్వంతం | లేదు |
| 19 | | 55/C 2/2 | | పట్టా మెట్ట | 2.02 | కొప్పుల భూమక్క భర్త: అశోక్‌రెడ్డి | స్వంతం | లేదు |
| 20 | | 55/B3 | | పట్టా మెట్ట | 0.07 | పొద్దుటూరి కిష్టుడు తండ్రి: కిష్టాన్న | స్వంతం | లేదు |
| మొత్తం విస్తీర్ణం | | | 22.32 | | 22.32 | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూ సేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలము భోరజ్ గ్రామములోని మొత్తము విస్తీర్ణము ఎ.22.32 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం పెన్ గంగా ప్రాజెక్టు మైన్ DL-16 కాలువ నిర్మాణమునకు గుర్తించనైనది.

భూసేకరణ పునరావాసం మరియు పునరావాసంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 యొక్క సెక్షన్ ప్రకారం 16, ప్రాజెక్ట్ పాలనాధికారి, ఇంటర్ స్టేట్ లోయర్ పెంగంగా ప్రాజెక్ట్, ఆదిలాబాద్ గారి అధ్వర్యములో నిర్వహణ అధికారులు పంపిన అభ్యర్థనల ప్రకారము తమ భూమి చేర్చబడ్డ ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల సామాజిక ఆర్థిక సర్వే చేయుడం జరిగినది మరియు పునరావాసం మరియు రిసెటిల్-మెంట్ ప్యాకేజ్ (R&R-ప్యాకేజ్) పొందుటకు ఎవరు అర్హులు కారు అని తెలియ పర్చనైనది.

పైన చూపిన భూ సేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ జిల్లా కలెక్టరు ఆదిలాబాదు/రాజస్వ మండల రెవెన్యూ అధికారి గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/-. రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్
సం/- అదనపు కలెక్టర్ ఆదిలాబాద్
సం/-. జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్

DIPR RO.NO: 443 /LA/PP/Advt/Pub/2026-27

## బిఎల్‌వోలకు సలాం



**మామడ జూలై 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి అందరిలోనూ అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.అయితే మామడ మండలం లోని పొన్కల్ గ్రామంలోనీ బిఎల్‌వోలు మరియు గ్రామ ప్రజలతో కలసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందరూ సమూహంగా బూత్ లెవల్‌లో బిఎల్ వోలు ఎన్యుమరేషన్ ఫామ్ లను ఓటరు జాబితా మిగతా వివరాలను సరళంగా పరీక్షిస్తూ ఫామ్ లను నింపుతున్నారు. అలాగే ప్రతి రోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు బిఎల్ఓలు పని చేస్తున్నారు. అలాగే ఇంటికి ఇంటికి వెళ్ళి సమాచారాన్ని అందించి, ఇనుమరేషన్ ఫామ్‌ను అందిస్తున్నారు. ఓటరు నమోదు పత్రం అందిన తర్వాత ఏదైనా పొరపాటు గమనిస్తే ఏమి చేయాలి, తప్పుగా నింపిన వివరాలను కొట్టివేసి మళ్లీ నింపవచ్చా అనే సందేహాల పైన వారు తెలియని వారికి స్పందిస్తూ బాధ్యతతో వారే వారికి ఎనిమరేషన్ ఫామ్ లో వివరాలను సేకరిస్తున్నారు.

**"సర్" యొక్క అసలు ఉద్దేశ్యం ఏమిటి? :** ఎన్నికల సంఘం ప్రకారం, ఓటర్ల జాబితా 'ప్రత్యేక విస్తృత సవరణ' (SIR) యొక్క ముఖ్య ఉద్దేశ్యం అర్హులైన ఓటర్ల ఓటు హక్కులను పరిరక్షించడం మరియు అనర్హమైన ఓట్లను తొలగించడం. డూప్లికేట్ నమోదులను తొలగించడం, మరణించిన లేదా శాశ్వతంగా వేరే చోటికి తరలివెళ్లిన వారి పేర్లను తీసివేయడం ద్వారా ఓటర్ల జాబితాను కచ్చితంగా ఉంచడానికి ఈ ప్రక్రియ సహాయపడుతుంది BLO ఇచ్చిన ఫారంలోని పేరు లేదా ఇతర వివరాలు తప్పుగా ఉంటే ఏమి చేయాలి?

మీరు ఫారంలో సరైన వివరాలు వ్రాసి సమర్పించాలి. అధికారులు సరిచూసి సరిదిద్దుతారు. నేను గణన పత్రాన్ని పూరించి, దానిని దీూాకి తిరిగి ఇవ్వకుండా ఓటరు వద్దే ఉంచుకుంటే ఏమవుతుంది? ఫారమ్‌లను తిరిగి ఇవ్వని ఓటర్ల గురించి దీూాలు మొదట విచారిస్తారు. అప్పటికీ ఫారం సమర్పించకపోతే, అటువంటి ఓటర్లను గైర్హాజరు, మరణించినవారు, వేరే చోటికి వలస వెళ్లినవారు, లేదా ఒకటి కంటే ఎక్కువ కార్డులు కలిగి ఉన్నవారు వంటి వర్గాల కింద చేర్చవచ్చు. ఆ తర్వాత వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుండి తొలగించవచ్చు. గణన పత్రంలో వివరాలు తప్పుగా నమోదు చేస్తే, మరో పత్రం జారీ చేయబడుతుందా? అవును. ఒకవేళ ఫారం పూర్తిగా తప్పుగా నింపినా, చిరిగిపోయినా, లేదా మరే ఇతర కారణం చేతనైనా ఉపయోగించలేని స్థితిలో ఉన్నా, అవసరాన్ని బట్టి దీూా దాని స్థానంలో మరొకటి అందించగలదు. నేను ఇప్పటికే దీూాకి గణన పత్రాన్ని సమర్పించాను, కానీ ఇప్పుడు నా చిరునామా మారింది. నేను ఏమి చేయాలి? జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడిన తర్వాత, చిరునామా మార్పుల కోసం అభ్యర్థించడానికి అవకాశం ఉంటుంది. దీని కోసం ఫారం 8ను తప్పనిసరిగా ఉపయోగించాలి. దీనిని క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల కాలంలో పరిశీలిస్తారు, మరియు చిరునామా మార్పు తుది ఓటర్ల జాబితాలో కనిపిస్తుంది.

**విదేశాలలో లేదా ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న వారి సంగతి ఏమిటి? :** కుటుంబంలోని ఓటరు వేరే చోట పనిచేస్తుంటే, ఆ వ్యక్తికి సంబంధించిన గణన పత్రాన్ని కుటుంబ పెద్దకు ఇవ్వాలి. కుటుంబ పెద్ద ఆ ఓటరు తరపున పత్రాన్ని పూరించి, సంతకం చేసి దీూాకు ఇవ్వాలి. ఒకవేళ ఓటరు విదేశాలలో ఉంటే, కుటుంబ పెద్ద ఆ వ్యక్తి వివరాలను కూడా పూరించి సంతకం చేయవచ్చు. లేకపోతే, విదేశాలలో లేదా ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న ఓటర్లు పత్రాన్ని ఆన్‌లైన్‌లో పూరించవచ్చు.

**నేను ఆన్‌లైన్‌లో గణన పత్రాన్ని ఎందుకు పూరించలేకపోతున్నాను? :**

ఓటరు జాబితాలోని పేర్లు, ఆధార్‌లోని పేర్లతో సరిపోలిన ఓటర్లు మాత్రమే ఆన్‌లైన్‌లో ఫారం నింపగలరు.

ఇతరులు దీూా సహాయంతో దానిని స్వయంగా పూర్తి చేయాలి.

**కొత్తగా పెళ్లైన మహిళల పరిస్థితి ఏమిటి? :** వేరే ప్రాంతం నుండి భర్త ఇంటికి మారిన కోడలి ఇంటిపేరు మారవచ్చు. కానీ ూ×= ప్రక్రియలో, అధికారులు ఆ మహిళ యొక్క కుటుంబ వంశాన్ని గుర్తించాలనుకుంటారు. 2002 ూ×= ప్రక్రియ సమయంలో ఆమె ఏ నియోజకవర్గంలో నమోదైందో స్పష్టంగా పేర్కొనాలి. వివాహిత మహిళలు తమ తల్లిదండ్రుల ఓటరు జాబితా వివరాలను నమోదు చేయవలసి రావచ్చు.

## ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

**– నెలరోజుల పాటు నిర్మల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ ప్రజల సహకారం కీలకం**

**– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాలతో ప్రత్యేక బృందం ఏర్పాటు**





**ఖానాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టేందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ పరిసరాలను సమక్షించడంతోపాటు మయూరి హోటల్ జంక్షన్, మంచిర్యాల చౌరస్తా, ఈద్గాహ్ చౌరస్తా ప్రాంతాల్లో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. పరిశీలన అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, రూరల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు రామ్‌నిరంజన్, రామకృష్ణతో పాటు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ ప్రత్యేక బృందం నెల రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించనుందని అయితే దీనికి ప్రజల సహకారమే కీలకమని ఎస్పి అన్నారు.

రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ద్విచక్ర, ఇతర పెద్ద వ్యాన్, కార్ తదితర వాహనాలను పార్కింగ్ చేయడం, రహదారులపై ఆక్రమణలు ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణమని ఎస్పీ పేర్కొన్నారు. పండ్ల దుకాణాల యజమానులు, చిరు వ్యాపారులు, ఆటో స్టాండ్ నిర్వాహకులు, వాహనదారులు పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. నిర్మల్ పట్టణానికి ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరైనప్పటికీ, పూర్తిస్థాయిలో ప్రారంభం కావడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. అప్పటి వరకు ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రజలను కోరుతున్నారు

## ఘంటసాల గంగాధర్ మృతి పట్ల నల్ల పోచమ్మ ఆలయ కమిటీ శ్రద్ధాంజలి




**ఖానాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కళాకారుడు గాయకుడు ఘంటసాల శ్యామల గంగాధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆధ్యాత్మిక వ్యాఖ్యాత గా ప్రతి గుడిలో బడిలో తన స్వరంతో కార్యక్రమాలను దిగ్విజయం చేసిన ఘంటసాల గంగాధర్ ఇటీవల మృతి చెందడం దురదృష్టకరమని ఈ సందర్భంగా స్థానిక శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ సభ్యులైనందున శుక్రవారం ఆలయ కమిటీ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కల్వకుంట్ల నారాయణ మాజీ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ సాదుల వెంకటస్వామి చింతపండు సత్తయ్య దేవోళ్ళ రాజేశ్వర్ బాబన్న ఇస్తారి రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పకడ్బందీగా పూర్తి చేయాలి

**– ఫారాల డిజిట లైజేషన్ పూర్తి చేయించాలి**

**– భారత ఎన్నికల సంఘం సీని యర్ డిప్యూటీ ఎలక్షన్ కమి షనర్ పవన్ కుమార్ శర్మ**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబి తా సవరణ (ఎస్ఐఆర్) లక్ష్యం పకడ్బందీగా పూర్తి చే యాలని భారత ఎన్నికల సం ఘం సీనియర్ డిప్యూటీ ఎల క్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబి తా సవరణ ప్రక్రియ పై ఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర సీ ఈ వో సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లా ల కలెక్టర్లతో వీడియో కాన్ఫరె న్స్ ద్వారా సమీక్ష నిర్వహించ గా, జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి ఐటిడిఏ పీఓ మంద మకరందు, సంబంధిత అధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎ న్యూమరేషన్ ఫారాల పంపి ణీ 99.06 శాతం పూర్తి అ యిందని, ఎన్యూమరేషన్ ఫా రాల డిజిటలైజేషన్ 21.94 శాతం పూర్తి అయిందని భా రత ఎన్నికల సంఘం సీనియ ర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్‌కు రాష్ట్ర సీఈవో వివరించారు. ఈ సందర్భంగా భారత ఎ న్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ పురో గతి, ఫారాల పంపిణీ డిజిట లైజేషన్‌పై భారత ఎన్నికల సంఘం ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ, ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌లో వేగం పెం చాలన్నారు. జిల్లాల కలెక్టర్లు బీఎల్ఓ లతో మాట్లాడి ప్రక్రి య త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. పనితీరులో వెనుక బడిన బీఎల్ఓలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి సహాయకులను నియమించి.. ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. గ డువు తేదీలోగా డిజిటలైజేష న్ పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఆదేశించారు.

**బీఎల్ఓలకు లక్ష్యం నిర్ణ యించి ముందుకు వెళ్లాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా :** వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధి కారులతో కలెక్టర్ మా ట్లాడుతూ, ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధి కారులకు ప్రతి రోజూ 100 ఎన్యూమరేషన్ ఫారాలు నిం పేలా లక్ష్యంగా నిర్ణయించి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా, గ్రామాల్లో సైతం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి వార్డు ఆఫీసర్లు ఇతర అధి కారులు, వాలంటీర్లను నియ మించాలని ఆదేశించారు. ఈ శనివారం ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలు పక్కా గా నింపాలని, ఆదివారం అ న్ని ఫారాలు తీసుకుని డిజిట లైజేషన్ చేయాలని సూచిం చారు. ఫారాలు నింపడం, డిజిటలైజేషన్‌లో వెనుకబడి ఉన్న బీఎల్ఓలకు సహాయ కులను నియమించి ప్రక్రియ వేగంగా పూర్తి అయ్యేలా చూ డాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్ట ర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా రెవె న్యూ అధికారి స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు డిప్యూటీ కలె క్టర్ వంశీ కృష్ణ, కలెక్టరేట్ పర్య వేక్షకులు నలంద ప్రియా, ఏం ఆర్ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# గర్జించిన ఆదివాసి గిరిజనులు

**– లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**– దీని కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలి – ప్రొఫెసర్ హరగోపాల్**

**– ఇందిరా పార్క్ వద్ద ఆదివాసి గిరిజనుల మహాధర్నా**











**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10, (ప్రజా జ్యోతి) :** లంబాడీలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాల ని దీనికోసం ఓ ప్రత్యేక కమిష న్ ఏర్పాటు చేయాలని ప్రొఫె సర్ హరగోపాల్, డిమాండ్ చే శారు. లంబాడీ లను ఎస్టీ జా బితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరి జనులు మరోసారి గర్జించారు. ఆదివాసి హక్కుల పోరాట స మితి (తుడుం దెబ్బ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరా బాద్ లోని ఇందిరా పార్క్ ధ ర్నా చౌక్ వద్ద మహా ధర్నా ని ర్వహించారు. ఈ సమావేశా నికి రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ అధ్యక్షత వహించగా , ముఖ్య అతిథులుగా ప్రొఫెస ర్ హరగోపాల్ హాజరై లంబా డీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చే శారు. స్వాతంత్రం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఆదివాసీ ల జీవితాలు మెరుగు పడక పోవడం దారుణమని ఆవేద న వ్యక్తం చేశారు.ఆదివాసీలు సాగుచేసుకుంటున్న 8 లక్షల ఎకరాల పోడు భూముల కు సంబంధించి అటవీ హక్కుల గుర్తింపు చట్టం బి2006 ప్రకా రం హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లంబా డీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమీషన్ ఏ ర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులు ఆక్ర మించిన ఆదివాసీల భూము లను తిరిగి వారికే అప్పగించా లని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ హాజరై మాట్లాడు తూ ఆదివాసి హక్కులు, చ ట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల పై ఉందని వారు చ ట్టాలు అమలు చేయకపోవ డం దారుణం అన్నారు. చ ట్టాలు అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరించడం వల్లనే ఏజెన్సీ లో వలసలు పెరిగాయని, భూ ములు అన్యాక్రాంతం అయ్యా యని అన్నారు.ఇప్పటికైనా ప్ర భుత్వాలు స్పందించి ఆదివా సి హక్కుల్ని కాపాడుతూ, ఆ దివాసి చట్టాలను పగడ్బంది గా అమలు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధా న కార్యదర్శి రమణాల లక్ష్మ య్య హాజరై మాట్లాడుతూ 1/ 70 చట్టాన్ని సవరించాలని, ఏ జెన్సీ లో ఆదివాసీ సర్పంచ్ ల కు 100% రిజర్వేషన్లు కల్పిం చొద్దని, సుప్రీంకోర్టు లో గిరిజ నేతరులు వేసిన కేసును ప్రభు త్వం చొరవ తీసుకొని వెంటనే ఆ కేసును రద్దు చేయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం లో 100% రిజర్వేషన్ తో ఆదివా సీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. జన గ ణన లో ఆదివాసీలకు ప్రత్యేక రిలీజియన్ కోడ్ ఏర్పాటు చే యాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. మామిడి గుండాల భూ సమస్య ను పరిష్కరిం చాలని, మావల కొమురంభీం కాలనీ వాసులకు మౌళిక వస తులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధా న కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఆగస్ట్ 9వ తేది ప్రపంచ ఆది వాసి దినోత్సవం వరకు ప్రభు త్వం స్పందించి లంబాడీల తొ లగింపు అంశం పై కమీషన్ ఏ ర్పాటు చేయాలని, ఐటీడీఏ ల బలోపేతం చేయాలని, గత ఆరు సంవత్సరాలు గా ఐటిడి ఏ లలో పాలక మండలి స మావేశాలు జరగడం లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి పాలక మండలి సమా వేశాలు నిర్వహించాలని కోరా రు. ఏజెన్సీ ప్రాంతంలో ఇటీవ ల జారీ చేసిన అంగన్వాడీ టీ చర్ల నోటిఫికేషన్ లో రిజర్వేష న్ జనరల్ పద్ధతి లో ఇచ్చార ని ఇది ఏజెన్సీ చట్టాలకు విరు ద్ధమని, ప్రభుత్వం వెంటనే స్పందించి అట్టి నోటిఫికేషన్ రద్దు చేసి 100% రిజర్వేషన్ తో కొత్త గా నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసీలకు న్యాయం చే యాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. మావల కొమురం భీం కాలనీ వాసులకు మౌళిక వసతులు కల్పించాలని, ఏజె న్సీ లో సాదాబైనామా పేరుతో గిరిజనేతరులకు భూ హక్కు లు కల్పించడం కోసం తీసుకు వచ్చిన జీ వో నెం.76 రద్దు చే యాలని కోరారు. ఆగస్ట్ 9వ తేదీ లోపు ప్రభుత్వం స్పందిం చక పోతే రాష్ట్ర వ్యాప్తంగా శాంతి యుత పద్ధతి లో నిరస న కార్యక్రమాలు నిర్వహించా లని, కలెక్టరేట్ లు, ఐటిడిఏ ల ముట్టడి చేయాలని దీనికి తుడుం దెబ్బ కార్యకర్తలు, ఆ దివాసి సమాజం సిద్ధంగా ఉం డాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాసం రాజు జాతీయ ఉపాధ్యక్షులు తు డుం దెబ్బ ,పొదేం కృష్ణ ప్రసా ద్ జాతీయ ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ ,దనసరి రా మ్మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ ,గంజి రాజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ,గుంపిడి వేంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ,అర్క శేషారావు రాష్ట్ర కార్యదర్శి తుడుం దెబ్బ,వెట్టి మనోజ్ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి తుడుం దెబ్బ, వట్టం క న్నయ్య రాష్ట్ర కార్యదర్శి తు డుం దెబ్బ,గంట సత్యం రాష్ట్ర కార్యదర్శి తుడుం దెబ్బ,వట్టం జనార్దన్ రాష్ట్ర కార్యదర్శి తు డుందెబ్బ, పూనెం శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి తు డుందె బ్బ, కురింగ వెంకటేష్ రాష్ట్ర కా ర్యదర్శి తుడుందెబ్బ, కొ మురం లక్ష్మీకాంత రాష్ట్ర ప్రధా న కార్యదర్శి ఏఎంఎస్,గోడం రేణుక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏఎంఎస్,చర్ప లలిత రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏఎంఎస్,

ఉయికె ఇందిర రాష్ట్ర సం యుక్త కార్యదర్శి ఏఎంఎస్, సోయం లలిత రాష్ట్ర నాయ కురాలు, మెట్ల పాపయ్య ఆ ధార్ సొసైటీ జాతీయ అధ్యక్షు లు, గొంది వెంకట రమణ ఏ ఈడబ్ల్యుసిఎ జాతీయ అధ్య క్షులు, గెడం జనార్దన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మడావి అ జయ్ ఏఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు, చింత సమ్మయ్య ఆది వాసి అడ్వకేట్స్ యూనియన్, లోకిని రాజు తెలంగాణ ఎరు కల సంఘం రాష్ట్ర అధ్యక్షు డు ,కూతాటి రవి కుమార్ తె లంగాణ ఎరుకల సంఘం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి, సయ్యి ద్ ఇస్మాయిల్ టి ఆర్ ఎస్ నా యకులు, 400 మంది ఆది వాసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ స్వర్ణ రెడ్డి

**ఆస్పత్రి అభివృద్ధితోపాటు రోగుల సేవలకు సహకరించాలి**



**ఖానాపూర్ జూలై 10(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా సీనియర్ డాక్టర్ స్వర్ణ రెడ్డి శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇదివరకు సూపర్డెంట్ గా ఉన్న డాక్టర్ వంశీ మాధవ్ బాధ్యతలను అప్పగించారు అనుభవశాలిగా మంచి పేరు గల డాక్టర్ స్వర్ణ రెడ్డి సూప ర్డెంట్‌గా బాధ్యతలు స్వీకరించడం పట్ల ఆసుపత్రి డాక్టర్ల బృందంతో పాటు సిబ్బంది, కాంట్రాక్ట్ ఇతర సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు ఆసుపత్రిలో సదుపాయాలను రోగులకు అందించడంతోపాటు ఓపి ఇతరత్రా సేవలను డ్యూటీ డాక్టర్లతో పాటు సిబ్బంది రోగులకు సహకరించాలని అన్నారు పార్టీలకతంగా ప్రజాప్రతినిధులు ఆస్పత్రిలో అభివృద్ధి పనులతో పాటు రోగులకు సేవలందించడంలో నిస్వార్థంగా పనిచేసే విధంగా తమకు సహకరించాలని బాధ్యతలు స్వీకరించిన సూపర్డెంట్ డాక్టర్ స్వర్ణ రెడ్డి ఈ సందర్భంగా స్థానికులను కోరారు.

## సాకేర గ్రామంలో ఘనంగా మొక్కల పంపిణీ



**సోనాల, జూలై 10 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలం లోని సాకేర గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, హరిత విప్ల వమే ధ్యేయంగా శుక్రవారం నాడు మొక్కల పంపిణీ కార్య క్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ జాదవ్ మోతి సింగ్, ఉప సర్పంచ్ రాథోడ్ భీమ్రావు, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మిథున్ చక్రవర్తి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ మోతి సింగ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి మరియు రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి చెట్లు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

## మండల కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన



**సోనాల, జూలై 10 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల ప్రజలకు పాలనా సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నూతన మండల కార్యాలయాల (రెవెన్యూ, మండల పరిషత్) భవన నిర్మాణాలకు స్థల పరిశీలన ప్రక్రియ వేగవంతమైంది. సోనాల మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవెన్యూ మరియు మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేలా ఒకే చోట సమీకృత (కంబైన్డ్) కార్యాలయాల సముదాయాన్ని నిర్మించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ రావు, మరియు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కన్వీనర్ గాజుల పోతన్న, బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాయి సదానందం పాల్గొన్నారు.


# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**– డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ**

**– పాల్గొన్న మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల, 10, జూలై (ప్రజాజ్యోతి) :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కార్యదర్శి నవీన్ కుమార్తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో నవీకరించడం ఎన్నికల సంఘం బాధ్యత అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన భారత పౌరులు, ఆయా నియోజకవర్గాల్లో సాధారణ నివాసితులైతే ఓటరుగా నమోదు చేసుకునే హక్కు కలిగి ఉంటారని తెలిపారు . ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) పనితీరు, ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేసి, ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో ముగించాలని, గతంలో కూడా దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారమ్ సమర్పించిన ప్రతి ఓటరిని ముసాయిదా జాబితాలో చేర్చుతామని, సరైన విచారణ లేకుండా ఏ ఓటరి పేరును జాబితా నుంచి తొలగించరాదని స్పష్టం చేశారు. దరఖాస్తుదారుల అర్హతను విచారించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని, తుది జాబితా వెలువడిన అనంతరం అసంతృప్తి ఉన్నవారు జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ కూడా ఈ సవరణలో భాగమని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.6 శాతం పూర్తికాగా, డిజిటలైజేషన్ 21.94 శాతం పూర్తైందని తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీని ఈరోజే పూర్తి చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నామని తెలిపారు .జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డేటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . ఈ సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మినీ డైరీ పథకం లబ్ధిదారులను భీమవరానికి పంపిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,అందులో భాగంగానే మినీ డైరీ పథకం ద్వారా గేదెల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న మినీ డైరీ పథకానికి ఎంపికైన 12 మంది రైతులు గేదెల కొనుగోలు కోసం



ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి బయలుదేరిన సందర్భంగా శుక్రవారం ఐడీఓసీ ఆవరణలో కలెక్టర్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఒక్కో లబ్ధిదారుకు రూ.2 లక్షల వ్యయంతో గేదెల కొనుగోలుకు ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ అందిస్తుందని, మిగిలిన 40 శాతం బ్యాంకు రుణం ద్వారా సమకూర్చబడుతుందని తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతంలో అధిక పాల ఉత్పత్తి ఇచ్చే నాణ్యమైన గేదెలు అందుబాటులో ఉండటంతో రైతులను అక్కడికి పంపుతున్నట్లు పేర్కొన్నారు.గేదెల కొనుగోలు ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవసరమైన సహకారం అందిస్తారని,కొనుగోలు చేసిన గేదెలను సురక్షితంగా రైతుల ఇళ్లకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకట్ నారాయణ,ఎల్‌డీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రతే కీలకం

- ఫ్రైడే డ్రైడే తనిఖీలు.. పీర్లగుట్టలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- ఇంటింటా నీటి నిల్వల పరిశీలన.. ప్రజలకు అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది

వనపర్తి, జూలై 10 (ప్రజాజ్యోతి): సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ పరిధి పీర్లగుట్ట ప్రాంతంలో ఇంటింటికీ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య,



ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటిలో నీటి నిల్వలను పరిశీలిస్తూ, దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ ఇంటి యజమానులతో మాట్లాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ మధు మోహన్,గద్వాల తహసీల్దార్ హరి కృష్ణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల,సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ, నారాయణపేట

నారాయణపేట ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (National Deworming Day) సందర్భంగా నేడు నారాయణపేట పట్టణంలో జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. కె. జయచంద్ర మోహన్ ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ RDO కార్యాలయం నుండి పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డా. కె. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, యుక్తవయస్కులకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం,



ఎదుగుదల మందగించడం, చదువులో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని చెప్పారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు జూనియర్ కళాశాలలలో అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏ కారణం చేతనైనా ఈరోజు మాత్రలు తీసుకోలేని పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన మాప్-అప్ దినం 20.07.2026. రోజు న మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు వేయించేలా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ సిద్దప్ప డిప్యూటీ డిఎంహెచ్వో, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం, డాక్టర్ లక్ష్మీ కాంత్, వైద్యాధికారి డాక్టర్ తిరుపతి, DMHO ఆఫీసు సిబ్బంది, సూపర్వైజర్స్, ANMS, మరియు ఆశా కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్€ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.శుక్రవారం గద్వాల పట్టణంలోని 30వ వార్డు రాతిబురుజు ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్ నెం.260లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ,స్వీకరణ,డేటా ఎంట్రీ పురోగతిని సమీక్షించారు.ఫారాల పంపిణీతో పాటు పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని బీఎల్‌వోలకు సూచించారు.ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను సంప్రదించాలని,ఒక కుటుంబంలో ఒక సభ్యుడి మ్యాపింగ్ పూర్తయిన తర్వాత మిగిలిన అర్హులైన సభ్యుల వివరాలను కూడా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంకా ఫారాలు సమర్పించని కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా ఫాలోఅప్



నిర్వహించాలని ఆదేశించారు.మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు.బీఎల్‌వోలు ఓటర్లతో మర్యాదగా వ్యవహరించాలని,ముఖ్యంగా మహిళలు,వృద్ధులు,దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.అలాగే ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములను చేసి ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో స్థానిక కౌన్సిలర్ చంద్రశేఖర్,గద్వాల తహసీల్దార్ హరికృష్ణ,ఉప తహసీల్దార్ వరప్రసాద్,ఎన్నికల డీటీ ఉదయ్ కిరణ్,ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,సూపర్వైజర్ తిమ్మప్ప,బీఎల్‌వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- 30 నెలల్లో రూ.2,147 కోట్ల అభివృద్ధి పనులు
- 17వ విడత సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి
-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి, జూలై 10 (ప్రజాజ్యోతి): గత 30 నెలల కాలంలో వనపర్తి నియోజకవర్గంలో రూ.2,147 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు, పేద కుటుంబాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్య సేవల బలోపేతం, మహిళా సంఘాలకు చేయూత వంటి పథకాలు ప్రజల జీవితాల్లో చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. రూ.79.89 కోట్ల ఆర్థిక సాయం 2026 జూలై 10 నాటికి వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 13,167 మంది లబ్ధిదారులకు రూ.79.89 కోట్ల విలువైన ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. సీఎంఆర్ఎఫ్ కింద ఇప్పటివరకు 7,371 మందికి రూ.18.05 కోట్లు, కళ్యాణలక్ష్మి –షాదీ ముబారక్ పథకం కింద 5,385 మందికి రూ.53.91 కోట్లు, ఎల్ఓసీ పథకం కింద 411 మందికి రూ.7.92 కోట్ల వైద్య సహాయం అందించినట్లు వివరించారు. వనపర్తి, పెద్దమందడి, ఖిల్లాఘన




వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 17వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), కళ్యాణలక్ష్మి –షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ, ఫోన్ ట్యాపింగ్ వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో అవినీతి, భూకబ్జాలు, అధికార దుర్వినియోగం పెరగడంతో ప్రజలు తిరస్కరించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాటు సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం పురం, గోపాల్పేట, రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ ప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వకపోతే ఓటు గల్లంతే..!

- జూలై 24లోపు ఫారాలు తప్పనిసరిగా సమర్పించండి
- ఎస్ఐఆర్‌లో వేగం పెంచండి.. నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూలై 10 (ప్రజాజ్యోతి): ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉందనే ధీమాతో ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించకుండా ఉంటే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూరించి జూలై 24లోపు తిరిగి ఇవ్వాలని ఓటర్లకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్




పురోగతిని సమీక్షించింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సెక్రటరీ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం 21.94 శాతం డిజిటలైజేషన్ మాత్రమే పూర్తైందని, మిగిలిన రోజుల్లో వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 22.01 శాతం డిజిటలైజేషన్ మాత్రమే పూర్తైందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాత ఓటరు జాబితాను ఆధారంగా కాకుండా కొత్త జాబితా రూపొందిస్తున్నందున ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి బీఎల్ఓకు ముగ్గురు వాలంటీర్లను నియమించి డిజిటలైజేషన్ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, కంప్యూటర్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి బీఎల్ఓ రోజుకు కనీసం 100 ఫారాలు డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారి నవీన్ కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

### '1/3 రాయితీ వద్దు.. ఉచిత ప్రయాణమే ముద్దు' – టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ మంగళగిరి యాదగిరి

మహబూబ్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి బ్యూరో) రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ప్రత్యేక బస్ పాస్‌లు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో–కన్వీనర్ మంగళగిరి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం తరహాలోనే జర్నలిస్టులకు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 1/3 రాయితీ విధానం జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడం లేదని, ఆ పేరుతో దాదాపు సగం ఛార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానానికి స్వస్తి పలికి జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినా ప్రజాసేవలో భాగంగా వార్తల సేకరణ కోసం నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రయాణ ఖర్చులు వారికి అదనపు ఆర్థిక భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహ, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యుడు మోయజ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి సుకుమార్, ఖాజా మోయినుద్దీన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## జూరాల,నెట్టెంపాడు,ఆర్‌డీఎస్ నుంచి ఖరీఫ్‌కు సాగునీరు లేదు:జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప

### నీటి కొరత నేపథ్యంలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం

గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప సూచించారు.శుక్రవారం ఐడీఓసీ సముదాయంలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రధాన సాగునీటి వనరులైన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం,రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్‌డీఎస్)పరిధిలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు.ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వరి వంటి అధిక నీటి అవసరమయ్యే



పంటలకు బదులుగా పెసర,మినుము,కంది,జొన్న,సజ్జ,రాగులు,ఇతర చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను,ముఖ్యంగా స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను అనుసరించాలని,వరి సాగు తప్పనిసరి అయితే తడి–ఆరబెట్టే విధానాన్ని పాటించాలని తెలిపారు.భూమిలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండేందుకు మల్చింగ్‌తో పాటు పశువుల ఎరువు,వర్మీ కంపోస్ట్, ఘన జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో తెల్లదోమ,పేనుబంక,నల్లి వంటి చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు పొలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని,కలుపు మొక్కలను తొలగించి పొలాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో తక్కువ నీటితో పెరిగే పశుగ్రాస పంటలను సాగు చేయడంతో పాటు పాడి పరిశ్రమ,గొర్రెలు,మేకలు,కోళ్ల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందాలని రైతులకు సూచించారు.వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందిస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని చెప్పారు.ఈ సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ,9.75 టీఎంసీల పూర్తి సామర్థ్యం కలిగిన జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 5.729 టీఎంసీల స్థూల నీటి నిల్వ, 2.022 టీఎంసీల ప్రత్యక్ష (లైవ్) నీటి నిల్వ మాత్రమే ఉందని తెలిపారు.అందుబాటులో ఉన్న ప్రత్యక్ష నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి నెలకొన్నందున జూరాల కుడి,ఎడమ ప్రధాన కాలువలు,నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం,రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌ల ద్వారా ఈ ఖరీఫ్‌లో సాగునీటి సరఫరా ఉండదని వెల్లడించారు. మొత్తం 3,89,700 ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతులు ప్రస్తుత నీటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం.హృదయ్‌రాజ్



గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ వృత్తి విద్య (వొకేషనల్) కళాశాలల్లో ఎంఎల్‌టీ,ఎంపీహెచ్‌డబ్ల్యూ ఈటీ తో పాటు ఇతర వృత్తి విద్యా కోర్సులను 2023–24,2024–25,2025–26 విద్యా సంవత్సరాల్లో పూర్తిచేసిన విద్యార్థుల కోసం ఈ నెల 14వ,తేదీ (మంగళవారం) మహబూబ్‌నగర్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో అప్రెంటిస్‌షిప్ కం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం.హృదయ్‌రాజ్ తెలిపారు.ఈ జాబ్ మేళాకు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అర్హులైన వృత్తి విద్యార్థులందరూ తమ విద్యార్హతల అసలు సర్టిఫికెట్లు,జిరాక్స్ ప్రతులు,ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,బయోడేటాతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.ఈ జాబ్ మేళా ద్వారా అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించబడనున్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూచించారు.

## జియో ట్యాగ్ ఉన్న నిజమైన నేతన్నలకే సభ్యత్వం ఇవ్వాలి:చేనేత కార్మికుల డిమాండ్

గద్వాల జూలై 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): చేనేత సహకార సంఘాల్లో సభ్యత్వ వ్యవస్థపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రక్షాళన చేపట్టి,నిజంగా మగ్గం నేస్తున్న నేతన్నలకే సభ్యత్వం,వాటా హక్కులు కల్పించాలని చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.చేనేత కార్మికుల కథనం ప్రకారం,1964 సహకార చట్టం కింద నమోదైన అనేక చేనేత సహకార సంఘాల్లో దశాబ్దాల క్రితం సభ్యులుగా చేరిన వారి వారసులు ఇప్పటికీ సభ్యులుగాను,వాటాదారులుగాను కొనసాగుతున్నారు.అయితే వారిలో చాలామంది ప్రస్తుతం చేనేత వృత్తిని చేయడం లేదని,మగ్గాలు లేకపోయినా,పోగు తయారీ,ఖండే, నేయడం వంటి చేనేత పనులతో సంబంధం లేకపోయినా సంఘాలపై ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జియో ట్యాగింగ్ విధానం ద్వారా నిజంగా చేనేత వృత్తిని కొనసాగిస్తున్న నేతకారులను గుర్తించి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తోంది.అలాంటి పరిస్థితిలో జియో ట్యాగ్ లేని వారు,మగ్గాలు లేని వారు,చేనేత వృత్తితో ప్రత్యక్ష సంబంధం లేని వారు సహకార సంఘాల్లో సభ్యులుగా కొనసాగడం సహకార వ్యవస్థ లక్ష్యాలకు విరుద్ధమని చేనేత కార్మికులు అభిప్రాయ పడుతున్నారు.చేనేత సహకార సంఘాలు నిజమైన నేతన్నల సంక్షేమం కోసం ఏర్పాటైనప్పటికీ, ప్రస్తుతం అర్హత లేని వ్యక్తులు సభ్యులుగా కొనసాగడం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు,సంఘాల్లో ప్రాతినిధ్యం దూరమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చేనేత సహకార సంఘాల్లో సభ్యుల అర్హతలను సమగ్రంగా పరిశీలించాలని,జియో ట్యాగ్ లేని వారు,మగ్గాలు లేని వారు,చేనేత వృత్తిని కొనసాగించని వారు,కేవలం వారసత్వం పేరుతో సభ్యులుగా కొనసాగుతున్న వారిపై చట్టపరమైన సమీక్ష చేపట్టాలని కోరుతున్నారు.అర్హత లేని వారిని సభ్యత్వాల నుంచి తొలగించి,స్వంతంగా మగ్గాలు కలిగి నిత్యం చేనేత వృత్తిని కొనసాగిస్తున్న నిజమైన నేతన్నలను సభ్యులుగా చేర్చి వాటా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు."సహకార సంఘాలు వారసత్వ హక్కుల కోసం కాదు... చేనేత కార్మికుల సంక్షేమం కోసం"అనే నినాదంతో ప్రభుత్వం తక్షణమే సంస్కరణలు అమలు చేస్తేనే నిజమైన నేతన్నలకు న్యాయం జరుగుతుందని చేనేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిర్యాదు నమోదైతే వెంటనే స్పందిస్తాం

: ఏఈ కొర్ర లక్ష్మణ్



**భీమదేవరపల్లి జులై 10 ప్రజా జ్యోతి :** విద్యుత్‌కు సంబంధించిన అత్యవసర సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు, రైతులు వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేసి సేవలు పొందాలని భీమదేవరపల్లి విద్యుత్ శాఖ సహాయ ఇంజనీరు (ఏఈ) కొర్ర లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం సెక్టర్ పరిధిలో ప్రత్యేక మొబైల్ వాహనం ద్వారా విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, వదులైన విద్యుత్ తీగల మరమ్మతు పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ఇళ్లతో పాటు వ్యవసాయ బావుల వద్ద వదులైన విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ సిబ్బంది అందుబాటులో లేని పరిస్థితుల్లో 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే సంబంధిత సమాచారం లైన్‌మెన్‌తో పాటు సహాయ ఇంజనీరుకు చేరి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగదారులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ టోల్ ఫ్రీ సేవలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది విజయ్ కుమార్, మల్లేశం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాభివృద్ధికి కొత్త అవకాశాలపై ఎస్‌బీఐ హామీ





**భీమదేవరపల్లి, జూలై 10 ప్రజా జ్యోతి :** ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) వ్యవసాయ వ్యాపార విభాగం, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల చీఫ్ జనరల్ మేనేజర్ గోవింద్ నారాయణ్ గోయల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ రుణాల విస్తరణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పీఓలు) ఆర్థిక సహకారం, గ్రామీణ వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ముల్కనూర్ సహకార సంఘం దేశ సహకార రంగానికి ఆదర్శంగా నిలిచిందని గోవింద్ నారాయణ్ గోయల్ ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రైతు ఆశీర్వాద సభ ముగింపు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన నాయకులు



**వర్ధన్నపేట, జూలై 10, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 'రైతు ఆశీర్వాద సభ' ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా చివరి విడతగా రూ.1,009 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. దీంతో కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. ఖమ్మంలో సుమారు మూడు లక్షల మంది రైతులు, మహిళల సమక్షంలో రైతు ఆశీర్వాద సభ విజయవంతంగా ముగిసిందని, ఈ సభతో వానాకాలం పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా పంపిణీ ప్రక్రియ పూర్తయిందని వివరించారు. అలాగే రైతు భరోసా చివరి విడత నిధుల విడుదలతో పాటు ఈ-పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకుడు మరుపట్ల సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ నేత యాకాంతం విమర్శ



**వర్ధన్నపేట, జూలై 10, ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు గతంలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలకు విరుద్ధంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో యాకాంతం మాట్లాడుతూ, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, వ్యయంపై తీవ్ర విమర్శలు చేసిన జీవన్ రెడ్డి, ప్రస్తుతం అదే ప్రాజెక్టును సమర్థించేలా మాట్లాడడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని అన్నారు. రాజకీయ అవసరాలకు అనుగుణంగా అభిప్రాయాలు మార్చుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే ముందు, బీఆర్ఎస్ నాయకత్వం గతంలో తీసుకున్న నిర్ణయాలపై కూడా జీవన్ రెడ్డి స్పందించాలని యాకాంతం సవాల్ చేశారు. హరీష్ రావు, కేసీఆర్ పాత్రలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలపై బీఆర్ఎస్ నేతలు స్పందించకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని యాకాంతం అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఆధారాలు లేకుండా రాజకీయ విమర్శలు చేస్తే వాటిని విశ్వసించే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మరని, భవిష్యత్తులో ప్రజల తీర్పును ఎదుర్కోవాల్సి వస్తుందని యాకాంతం హెచ్చరించారు.

# విత్తన ఉత్పత్తిలో విశేష సేవలకు ముల్కనూర్ సహకార సొసైటీకి ప్రతిష్టాత్మక అవార్డు




**భీమదేవరపల్లి జులై 10 ప్రజా జ్యోతి :** రైతు సంక్షేమం, నాణ్యమైన విత్తన ఉత్పత్తి, మార్కెటింగ్‌లో విశేష సేవలు అందిస్తున్న ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'రైతు-కేంద్రీకృత ప్రభావ ప్రతిభ' అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో నిర్వహించిన భారత విత్తన వాణిజ్య, ఆవిష్కరణల సదస్సు--2026 సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విత్తన సంస్థలు, వ్యవసాయ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమ నిపుణుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతుల జీవనోపాధి మెరుగుదల కోసం విత్తన ఉత్పత్తి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినం దుకు ముల్కనూర్ సహకార సంఘాన్ని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన వరి విత్తనాల ఉత్పత్తి, శుద్ధి, విక్రయాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంలో సంఘం కీలక పాత్ర పోషించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సమగ్ర విత్తన విలువ గొలుసు విధానంతో రైతు సభ్యులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, నాణ్యత భరోసా, అధిక ఆదాయం కల్పించిన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ చేతుల మీదుగా సంఘం జనరల్ మేనేజర్ మారుపాటి రాంరెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయిలో ముల్కనూర్ సహకార సంఘం సేవలకు గుర్తింపు లభించడం గర్వకారణమన్నారు. ఈ విజయాన్ని రైతు సభ్యులు, ఉద్యోగులు, భాగస్వాములందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

- మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంకుల శుభ్రత తప్పనిసరి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి వెంకన్న



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్‌లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అభ్యుదయ సేవా సమితి, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సెప్టిక్ ట్యాంకుల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గృహం, అపార్ట్‌మెంట్, వాణిజ్య భవనంలో ఉన్న సెప్టిక్ ట్యాంకులను తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి డిస్లడ్జింగ్ చేసి శుభ్రపరచాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రక్రియను పాటించడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సెప్టిక్ ట్యాంకుల డిస్లడ్జింగ్ నిర్వహించే వాహన యజమానులు గృహాల నుంచి సేకరించిన మలిన వ్యర్థాలను రోడ్ల పక్కన, కాలువల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో పారబోయకుండా, తప్పనిసరిగా అమ్మవారిపేటలోని ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని ఆయన సూచించారు. దీంతో ప్రజారోగ్యం పరిరక్షించబడటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని పేర్కొన్నారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ స్థాయిలో గృహ యజమానులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, ప్రజలకు సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వరంగల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెప్టిక్ ట్యాంక్ వాహన యజమాని బండి మానెమ్మ, ఆస్కి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌మోహన్ రెడ్డి, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరుశురాములు, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి

# వెటర్నరీ ఉద్యోగుల ఘన సన్మానం

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి) :** టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా వెటర్నరీ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గానికి శుక్రవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం, జిల్లా కోశాధికారి కిరణ్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, వెటర్నరీ శాఖకు చెందిన ఉద్యోగి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తమ శాఖకు గర్వకారణమని అన్నారు. అన్ని శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘంలో వివిధ బాధ్యతలు నిర్వహించిన తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులందరి సహకారంతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ, జిల్లాలోని ఉద్యోగులందరూ ఐక్యంగా పనిచేస్తూ కేంద్ర సంఘం ఇచ్చే పిలుపులకు అధిక సంఖ్యలో స్పందించి, ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేష్ మాట్లాడుతూ, తన సోదర సమానుడైన గాజె వేణుగోపాల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి గణేష్, జనగామ జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు హఫీజ్, జిల్లా కోశాధికారి, కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ పాషా, ఈసీ సభ్యుడు షికర్ మియా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల ఉపేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గంధం లక్ష్మణ్, ములుగు జిల్లా కార్యదర్శి సుదర్శన్, సిటీ కోశాధికారి శ్రీనివాస్, విజేందర్, యాదగిరి సాయి, రవికుమార్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వెటర్నరీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దు

- తడి చెత్త సేకరణను 100 టన్నులకు పెంచాలి
- శానిటేషన్, అర్బన్ మలేరియా నివారణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి) :** నగర పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అర్బన్ మలేరియా విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో వెంటనే తొలగించాలని సూచించారు. వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్విన్ బిన్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనుల పురోగతిని వారానికోసారి సమీక్షకు సమర్పించాలని తెలిపారు. రానున్న 15 రోజుల్లో నగర పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు కనిపించేలా కృషి చేయాలని సూచించారు. త్వరలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) యూనిట్ సమర్థవంతంగా పనిచేయాలంటే ప్రతిరోజూ 100 టన్నుల తడి చెత్త సేకరించి డంప్‌యార్డుకు తరలించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇటీవల అమ్మవారిపేటలో ప్రారంభమైన 150 కేఎల్‌డీ సామర్థ్యం గల మల శుద్ధీకరణ కేంద్రానికి ప్రతిరోజూ మల వ్యర్థాలను క్రమబద్ధంగా తరలించాలని, నగరంలో అనధికారికంగా మల వ్యర్థాలను పారబోస్తున్న సెప్టిక్ ట్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకొని భారీ జరిమానాలు విధించాలని సూచించారు. వాటి కదలికలపై ఫీల్డ్ సిబ్బంది నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. అర్బన్ మలేరియా విభాగం పనితీరును సమీక్షిస్తూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. డ్రైన్లలో దోమల లార్వా నిర్మూలన కోసం స్ప్రేయింగ్, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వినియోగం, ఫాగింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ఆరోగ్య అధికారి డా. రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్, గోల్కొండ శ్రీను, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' 2కే ర్యాలీ

- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ, జూలై 10 (ప్రజాజ్యోతి) :** మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి అజీమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఐఓసీ పెట్రోల్ బంకును సీజ్ చేసిన అధికారులు



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 100/3 లో 1076 చదరపు గజాల విస్తీర్ణంలో అనధికారికంగా నిర్మించిన ఐఓసీ పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వు లను అనుసరించి శుక్రవారం రెవెన్యు డివిజనల్ అధికారి కిరణ్ ప్రకాష్,తహసీల్దార్ కొడకండ్ల అనిల్ బాబు ఆధ్వర్యంలో మండల గిర్దావర్ అశోక్ కొడకండ్ల చే పంచనామా నిర్వహించి పెట్రోల్ బంకు ను సీజ్ చేయడం జరిగింది.

## అభివృద్ధి పథంలోకి గ్రామాలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రూ.2.26 కోట్ల సీసీ రోడ్ల ప్రారంభం



**చిట్యాల (ప్రజా జ్యోతి) జులై 10 :** అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని ఏలేటి రామయ్యపల్లి, జడలపేట, బౌసింగ్‌పల్లి, నైన్‌పాక, అందుకు తండా, కాల్వపల్లి, వోడితెల గ్రామాల్లో రూ.2.26 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలు నెరవేర్చకపోతే దశలవారీ ఉద్యమాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాల ఉద్యమకారుల సంఘం



**వరంగల్ సిటీ, జూలై 10(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని కరీమాబాద్‌లోని ఎస్కే గౌడ్ కళాభవన్‌లో మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో పలువురు పాల్గొని పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత, కమిటీలు ఏర్పాటు చేస్తూ కాలయాపన చేయడం ఉద్యమకారులను మోసగించే చర్యగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు ఏమనగా, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల గౌరవ పెన్షన్ మంజూరు చేయాలి. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కేకే కమిటీని రద్దు చేయాలి. ఉద్యమకారుడు మరణించిన పక్షంలో అతని కుటుంబ సభ్యుల్లో ఒకరికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్ వర్తింపజేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే దశలవారీగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలి. ఈ సమావేశంలో నాగవెల్లి సాంబయ్య, మేకల ఎల్లయ్య, బసికె రాజేందర్, కెంచ ఆనంద్ భాషా, బోయిన రామకృష్ణ, సోమ మధుకర్, నేల మల్లమ్మ, గుడికందోజు అనిత, బోగోజు లక్ష్మీనారాయణ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఈటూరులో రహదారి వెంట మొక్కలు నాటించిన సర్పంచ్ దామోదర్

## పచ్చదనం పెంపే లక్ష్యమని వెల్లడి ... మొక్కలను సంరక్షించాలని గ్రామస్థులకు పిలుపు

నాగారం జూలై 10 ప్రజా జ్యోతి:
నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ ఆధ్వర్యంలో ఈటూరు రోడ్డుకు ఇరువైపులా చెట్ల మొక్కలను నాటించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని




పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వంగూరి దామోదర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.మొక్కలు పెరిగితే స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని, భావి తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంజుల కార్యదర్శి భీమ్లా వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగులమల్లెపల్లి గ్రామంలో మేఘా హెల్త్ క్యాంపు

## సర్పంచికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

చింతపల్లి జూలై 10(ప్రజాజ్యోతి):
చింతపల్లి మండలం మోదుగులమల్లెపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన






మేఘా హెల్త్ క్యాంపునకు విశేష స్పందన లభించింది.సర్పంచి ముద్దం మల్లేష్ ఆధ్వర్యంలో మాల్ పట్టణ కేంద్రంలో ఉన్న లైఫ్ స్టార్ హాస్పిటల్ వైద్య బృందంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సర్పంచి మాట్లాడుతూ ఈ ఉచిత మేఘా వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేశానట్లు తెలిపారు.లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజ్మెంట్ సహకారంతో ఈ ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించామ న్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటం కోసం ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ముందోస్తుగా జాగ్రత్తగా పడతారని ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు.గ్రామస్తులు,యువకులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టుకోవలన్నాడు.నిత్యం కూరగాయలు,ఆకుకూరల వంటలు ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు.జిల్లాలోని మోదుగులమల్లెపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంతో పాటు గ్రామస్తులు ఆరోగ్యహితంగా ఉండేలా తీర్చిదిద్దుతానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పోలె వినోద్ కుమార్,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ మోహిన్, హాస్పిటల్ వైద్య బృందం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు రాజకీయాలకు ముగింపు పలికి కాంగ్రెస్‌ను ఏకతాటిపై నడిపిస్తా

## మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి - పార్టీ బలోపేతమే లక్ష్యమని స్పష్టం

తుంగతుర్తి, జులై 10,(ప్రజా జ్యోతి):
మండలంలో కాంగ్రెస్ పార్టీని వర్గ విభేదాలకు అతీతంగా ఏకతాటిపై నడిపించి బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ....పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తను



కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. మండలంలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావులేకుండా అందరూ కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసేలా తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యకర్తల మంచి–చెడుల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య లకు హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం, ఆశీస్సులతో మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని రేగటి రవి స్పష్టం చేశారు.

# మందుల సామెల్ ఎవ్వడికి తలవంచడు... తెలంగాణ ఆత్మగౌరవానికి తలవంచుతాడు..!

**9 మండలాల అధ్యక్షుల నియామకాల్లో ఎలాంటి మార్పులు ఉండవు**

**బొంధిలో ప్రాణం ఉన్నంత వరకు నికార్సైన రాజకీయాలే చేస్తా**

**9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ**

తుంగతుర్తి, జులై 10,(ప్రజా జ్యోతి):
తాను ఎవరికీ తలవంచే నాయకుడిని కాదని, తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన బీ ఆర్ అంబేద్కర్, తెలంగాణ భావజాలానికే తలవంచుతానని ఎమ్మెల్యే మందుల సామేలు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....పార్టీ బలోపేతమే తన లక్ష్యమని నియోజకవర్గం లోని తొమ్మిది మండలాల పార్టీ అధ్యక్షుల విషయంలో ఎలాంటి మార్పులు ఉండబోవని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఉన్న నాయకత్వంతోనే పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతామని అన్నారు.రాజకీ యాల్లో నిజాయితీని ఎప్పుడూ వదిలిపె ట్టనని, "బొందిలో ప్రాణం ఉన్నంతవరకు నికార్సుగా ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సేవ కొనసాగిస్తానన్నారు.కార్యకర్తలు ఎలాంటి అపోహలకు గురికాకుండా పార్టీ నిర్ణయాలను గౌరవించి, ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమచేసి రైతు ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల శ్రేయస్సు లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రస్తుతం శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రకారం వాతావరణం ఎలినీనో ప్రభావంతో వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని రైతులు పరిస్థితులకు అనుకూలంగా పంటలు వేసుకోవాలని అన్నారు.రైతులకు అవసరమైన పత్తి



విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవా లని అన్నారు.1974లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తెచ్చిందని దాంతో ఆ రోజు భూస్వాములు దగ్గర ఉన్న భూములను పేదలకు పంచిపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు, సీలింగ్ చట్టంతో ఎర్ర పహాడ్ దేశ్ ముఖ్ దగ్గర ఉన్న 3 వేల ఎకరాలకు పైగా సీలింగ్ భూమి ఉందని అట్టి భూమి పై హక్కు పత్రం (పట్టా) లేకపో వడంతో మద్దిరాల, నూతనకల్ మండలాల్లోని రైతులు భూమి కబ్జాలో ఉన్నప్పటికీ అట్టి భూమి పట్టా లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా రని విషయం తెలిసిన వెంటనే తాను సంబంధిత శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రిని కూడా కలిసి ఈ సమస్యపై విన్నవించినట్లు తెలిపారు.స్పందించిన ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి కలెక్టర్ ను విచారణ చేయాలని ఆదేశించారని తెలిపారు.వారు రైతుల భూముల పై వెళ్లి విచారణ చేశారని అన్నారు. దీంతో త్వరలో రెండు వేల మంది రైతులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తానని తెలిపారు.సీలింగ్ భూములు ఇచ్చేందుకు దేశ్ ముఖ్ లు అయినా సుధీర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డిలు సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో నెలకొన్న వివాదాలు త్వరలో సమసి పోతాయని అన్నారు.అన్నదమ్ముల మధ్య వివాదాలు సహజమని నూతనంగా ఎన్నికైన ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందరూ నాయకులను కూడా కలుపుకొని పోవాలని వారు కూడా కలిసి రావాలని అన్నారు.మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు ఆయా మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టామని తెలిపారు.విద్య, వైద్యం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందులో భాగంగానే తిరుమలగిరి లో రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని, అడ్డగూడూరు లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఏటీసీ సెంటర్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.తిరుమలగి రిలో త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీలను నిధులు కేటాయించి సుందరీకరణ గా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన మందిరాల,నాగారం మండలాలలో ప్రభుత్వ భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.32 కోట్ల తో బిక్కేరూ వాగు పై చెక్ డ్యాములను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుమ్మడవెల్లి,వెలుగు పల్లి లో గోడౌల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.నూతనకల్ మండలంలో శిథిలావస్థలో ఉన్న సింగారం బ్రిడ్జిని కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు, నియోజకవర్గంలో 130 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. తండాల్లో కూడా సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. ఇన్ని చేసిన ఈ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉంటూ వచ్చే ఏ ఎన్నికైనా సరే అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కంకణబద్ధులై ఉండాలని కోరారు.ఈ సమావేశంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షులు రేగటి రవి, సుంకరి జనార్దన్ తో పాటు 8 మండలాల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన వార్డే మా సంకల్పం

**★ సొంత డబ్బులతో వార్డును పరిశుభ్రం చేయించిన యువకులు**

తుంగతుర్తి,జులై 10,(ప్రజా జ్యోతి):
వారు మార్పు కోసం ఎదురు చూడలేదు...సమాజంలో మార్పు తీసుకురావాలంటే ముందుగా మనమే మారాలని నిరూపిస్తూ మండల పరిధిలోని వెంపటి గ్రామ 11వ వార్డు యువకులు ఆదర్శంగా నిలిచారు.





"ఎవరో వస్తారు... ఏదో చేస్తారు" అని ఎదురుచూడ కుండా, తమ వార్డును పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వార్డులో పేరుకుపోయిన చెత్త, ముళ్లపొదలు, వ్యర్థాలను తొలగిం చేందుకు యువకులు తలా కొంత డబ్బు సేకరించి జేసీబీని ఏర్పాటు చేసి పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ యంత్రాంగంపై మాత్రమే ఆధారప డకుండా ప్రజల భాగస్వామ్యంతో పరిసరాలను పరిశుభ్రంగా మార్చుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.
యువకుల సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు ఇతర వార్డులకు కూడా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. స్వచ్ఛత కోసం 11వ వార్డు యువత తీసుకున్న ఈ చొరవ సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా వార్డు యువకులైన కొండగ డుపుల ఎల్లయ్య, పుల్లూరు పరుశురాములు, పుల్లూరు వేణు, పుల్లూరు అంబేద్కర్, మూరగుండ్ల ఎల్లయ్య, పుల్లూరు కృష్ణ లను గ్రామ సర్పంచ్, తప్పట్ల ఎల్లయ్య, వార్డు సభ్యుడు పుల్లూరు జగదీష్, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, అభినందించారు.

# పదవులు సతులవి.. పెత్తనం పతులుది

చింతపల్లి జులై 09 (ప్రజాజ్యోతి):
రాజకీయంగా మహిళలకు చేయూతనివ్వాలని ప్రభుత్వాలు అనేక అవకాశాలని కలిపించాలని



50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఆ లక్ష్యం కొన్నిచోట్ల పక్కదారిపడుతోంది.పదవుల్లో భార్యలు ఉన్నప్పటికీ భర్తలే స్థానిక సంస్థల పాలనలో పవర్ చూపిస్తున్నారు. దీంతో ప్రజాబలంతో గెలిచిన మహిళ ప్రజాప్రతినిధులను ఇంటికే పరిమితం చేస్తు భర్తలే సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా, పెత్తనం చెలాయిస్తున్నారు. చివరకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం వారి చేతులమీదుగానే నడిపిస్తు న్నారు.దీంతో మహిళల మణులు రాజకీయంగా పదవుల్లో ఉన్నా పాలనలో స్వతంత్రంగా వ్యవహరించ లేక సతమతమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.ముఖ్యంగా చింతపల్లి మండలంలోని అటు ఎన్నుకున్న ప్రజలకు, కట్టుకున్న భర్తలకు మధ్య నలిగి పోతున్నారు.మహిళ సర్పంచి స్థానంలో వారి బంధులవుల్లో ఎవరో ఒకరు ప్రజల్లో చెలామణి అవుతూ ప్రజల్ని ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. చింతపల్లి మండలంలోని పలు పంచాయతీల్లో సర్పంచులు మహిళలు అయినా వారి స్థానాల్లో భర్తలే పెత్తనం చేలాయి స్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలు వారి సమస్యలు నేరుగా చెప్పుకోలేక పోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.పంచాయతీలో పర్యటనలు, కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్ఎంలకు గ్రామంలో ఏ పని అయినా మహిళ సర్పంచ్‌ల భర్తలు చెప్పిందే ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన పరిస్థితి ఉంది. వాస్తవానికి ఎన్నికైన సర్పంచి స్థానికంగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉండగా సర్పంచ్ భర్తలు చెప్పిందే కిందిస్థాయి ఉద్యోగుల చేయకతప్పడంలేదు. ఇక మండలస్థాయిలో మహిళ ప్రజప్రతినిధుల భర్తలు తాముచెప్పినట్టు చేయాలని, లేకుంటే బదిలీ వేటు ఉంటుదని బెదిరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నిధుల కేటాయింపుల్లో కూడా అధికారులకు పతులు చెప్పిందే వేదం అంటు గ్రామాల్లో అనోటా ఈ నోటా వినిపిస్తోంది. ఇక ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులు సంతకాలకే పరిమితమవుతి న్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎన్నికల్లో గెలుపొందిన మహిళ సర్పంచులు స్వతంత్ర నిర్ణయం తీసుకుంటే గ్రామాలు ఆరింత అభివృద్ధి జరిగే అవకాశాలు మెండుగా ఉన్నట్టు తెలుస్తోంది.ఈ సమస్య తీవ్రం కాకముందే జిల్లా అధికారులు స్పందించి మహిళ సర్పంచుల బాదులుగా వారి బంధువులు గాని భర్తలు గాని అభివృద్ధి వ్యవహారంలో పాల్గొంటే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామల ప్రజలు కోరుతున్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

నాంపల్లి, జులై,10(ప్రజా జ్యోతి):
వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో హైస్కూల్, మోడల్ స్కూల్,



జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బంధు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై చూపుతున్న చిన్నచూపును తీవ్రంగా వ్యతిరేకించారు. స్కాలర్షిప్లు, డ్రెస్ కోడ్, పుస్తకాలు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈ సందర్భంగా వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెరుమండ్ల రాజు, కషిపాక వెంకట్, చంటి, లక్ష్మయ్య, సైదులు, మౌనిక, దీపిక, మల్లేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లుగా మూలకు పడ్డ 30 పడకల ఆసుపత్రి

హాలియా,జూలై10(ప్రజా జ్యోతి)
నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియాలో 30 పడకల ఆసుపత్రి భవనం 14 ఏళ్లుగా నిర్వీర్యంగా మారిందని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మౌలిక వసతులు లేక రోగులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన చేసి 2012 లో ప్రారంభమై



తిరిగి 2023 లో ఆధునీకరణ పేరుతో పున: ప్రారంభించినా ఆసుపత్రి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందని మండిపడ్డారు.స్వయంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేసిన హాస్పిటల్ రూపురేఖలు మారలేదని ఆరోపించారు.చుట్టూ చెత్తా చెదారం,వాష్ రూమ్ లలో నీటి కొరత,విరిగిపోయిన మంచాలు ఆసుపత్రి దుస్థితి దారుణంగా మారిందని ధ్వజమెత్తారు.స్థానిక డాక్టర్ తన సొంత డబ్బులు రూ.2 లక్షలు ఖర్చు చేసిన వ్యవస్థలో మార్పులు రాలేదని కార్పొరేట్ వైద్యం మోయలేని పేద మధ్యతరగతి ప్రజలకు ఈ ఆసుపత్రి శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న భవనం ప్రస్తుతం ఆ సాంఘిక కార్యకలాపా లకు అడ్డగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సిబ్బందిని వసతులను ఏర్పాటు చేసి 30 పడగల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.పేదలకు వైద్య సేవలు త్వరగా అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అవుతా సైదులు,నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి,రేపల్లి వెంకటేశం, కోరే రమేష్,వెంకన్న,వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య విధాన పరిషత్‌లో

## పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జోగిపేట ఏరియా ఆస్పత్రి సిబ్బంది శాంతియుత నిరసన
- రెగ్యులర్ కమిషనర్ నియామకంతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్



**అందోల్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి)లో నెలకొన్న పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జోగిపేట ఏరియా ఆస్పత్రి సిబ్బంది శాంతియుత నిరసన చేపట్టారు. ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ నిరసనలో వైద్యులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. వైద్య విధాన పరిషత్‌లో రెగ్యులర్ కమిషనర్‌ను తక్షణమే నియమించాలని కోరారు. కమిషనర్ లేకపోవడంతో పరిపాలనా నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని, ఉద్యోగుల సమస్యలు పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రీడిప్లాయిమెంట్ ప్రక్రియను పూర్తి చేయడం, అర్హులకు ప్రమోషన్లు కల్పించడం, సర్వీస్ రెగ్యులరైజేషన్ చేపట్టడం, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడం, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను కొనసాగించడం, ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లను తిరిగి అందజేయడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమైతే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

### టియుడబ్ల్యూ జిల్లా ఆర్గనైజేషన్

## జాయింట్ సెక్రటరీగా బోడ సుమన్



**అందోల్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూ--ఐజెయూ) సంగారెడ్డి జిల్లా ఆర్గనైజేషన్ జాయింట్ సెక్రటరీగా జోగిపేటకు చెందిన 6టీవీ రిపోర్టర్ బోడ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 9న సంగారెడ్డిలో నిర్వహించిన (టియుడబ్ల్యూ--ఐజెయూ) జిల్లా మహాసభలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బోడ సుమన్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి పదవి అప్పగించిన జిల్లా జర్నలిస్టులు, సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు విరాత్ అలీ, నాయకుడు పైసల్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి, జాతీయ కార్యవర్గ మాజీ సభ్యుడు వెంకటరెడ్డితో పాటు జిల్లా జర్నలిస్టులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు బోడ సుమన్‌ను అభినందించారు.

### వామపక్ష విద్యార్థి సంఘాల

## ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు

**జహీరాబాద్,. జూలై 10(ప్రజా జ్యోతి న్యూస్)** వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, పీడిఎస్యు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా జహీరాబాద్ డివిజన్ లో నేడు నిర్వహించిన కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సందీప్, పీడిఎస్యు డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ లు మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంధు సంపూర్ణం విజయవంతం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘా లకు అప్పగించాలి. ఖాళీగా ఉన్న టీచర్, యంఈఓ, డిఈఓ మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలి. విద్యాహక్కు చట్టం అమలు చేసి, పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలలో విచ్చల విడిగా తెరిచిన పుస్తకాలు, యూనిఫామ్, నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి జి.ఓ నెం: 7,8,9 లను రద్దు చేయాలి. ఇంటర్ కళాశాల లకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి. అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. అన్నారు. ఇప్పటి కైనా ఈప్రభుత్వం నిద్రమత్తు వదిలి విద్య రంగ సమస్యల పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుత మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షు లు రిషి, నాయకులు కోటేశ్వర్ రెడ్డి విష్ణువర్ధన్, భరత్ పిడిఎస్ యు డివిజన్ కార్యదర్శిఈ గోపాల్, నాయకులు రాకేష్, నరేందర్, రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.








### 7వ వార్డ్ హతి(కే)లో ప్రజల సమస్యలు పరిష్కారానికి

## మున్సిపల్ అధికారులు పాలకవర్గం చొరవ చూపాలి

- నీరు మురికి కాలువలు, రోడ్స్ సమస్యలు కూడా పట్టించుకోని మున్సిపల్
- ప్రజలు నాఆరోగ్యానికి గురవుతే మున్సిపల్ దే బాధ్యత



**జహీరాబాద్, జూలై 10(ప్రజాజ్యోతి న్యూస్)** మున్సిపల్ లోని హోతి(కే) 7వ వార్డులో నీటి, మురికి కాలువలు, రోడ్ల సమస్యలతో ప్రజానీకం అనేక రకాల ఇబ్బందులకు గురవు తున్నారని, ఈ సమస్యలను మున్సిపల్ అధికారులు పాలకవర్గం ప్రత్యక్షంగా పరిశీ లించాలని, పర్యటన చేసి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సిపిఎం జహిరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు ఏడో నెంబర్ వార్డు హెూతి (కే)లో సిపిఎం ఆధ్వర్యంలో పర్యటించి అనేక రకాల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. స్వచ్ఛందంగా బోర్లు వేసుకున్న వాటికి కూడా కనీసం మున్సిపల్ నుండి మోటర్ బిగించక పోవడం నీటి సమస్య పరిష్కరించ కుండా మురికి కాలువలు నిర్మించ కుండా రోడ్లు నిర్మించ కుండా దుర్గంధంతో ప్రజానీకం ఏ రకంగా జీవనం కొనసాగి స్తారని తక్షణమే ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించా లని లేనట్లయితే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. డ్రైనేజీ నీరు రోడ్ల పైకి వస్తున్నాయని నడవడానికి వీలు లేని రోడ్లుగా మారా యని కనీస సమస్యలను కూడా పట్టించుకోక పోవడం సరైనది కాదని తక్షణమే మురికి కాలువలు సిసి రోడ్లు వేయాలని నీటి సమస్య పరిష్కారానికి మోటర్లు బిగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. లేనట్లయితే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దీన్ తిరుపతి బక్కన్న శ్రీకాంత్ సంగమేశ్వర్ తదితరులు హోతి(కే) 7వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విజ్ఞాన యాత్ర

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు విజ్ఞాన యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 22 మంది రైతులను ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకువెళ్లారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జాతీయ ఆయిల్ పామ్ మిషన్ (ఎన్ఎంఈఓ-ఓపి) కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం, శాస్త్రీయ సాగు పద్ధతులను పరిచయం చేయడం మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించడం ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పంట సంరక్షణ, దిగుబడులు, తాజా పండ్ల గుత్తుల (ఎఫ్ ఎఫ్ బి) కోత, రవాణా, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖిగా సమావేశమై, వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, నిర్వహణ విధానాలు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదురైన సమస్యలు మరియు వాటి పరిష్కారాల గురించి తెలుసుకున్నారు. ఈ పరస్పర చర్చలు రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత నమ్మకాన్ని పెంపొందించాయి. విజ్ఞాన యాత్రను ఉద్యాన అధికారి శ్రీమతి కె. మౌనికా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని, ప్రభుత్వం ఎన్ఎంఈఓ-ఓపి పథకం ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. అలాగే శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి మంచి ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శ్రీమతి కె. మౌనికా రెడ్డి, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏజీఎం శ్రీ ఈశ్వర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు మరియు సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల రైతులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

- ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 10:** రక్తదానం మహాదానం, రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సాయి సంజీవని ఆసుపత్రి 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శు క్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత సేవాభావంతో ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ సాయి సంజీవని హాస్పిటల్ యాజమాన్యాన్ని, వైద్య బృందాన్ని, అలాగే రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జగన్ మోహన్, డాక్టర్ సుష్మ, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








### కల్లేర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి

## 3వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

**కల్లేర్. 10.జూలై. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్లేర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో 3వ వార్షిక శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు స్థానిక ప్రజలు దండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్హే ర్ తహసిల్దార్ కే శివ శ్రీనివాస్ మరి అతని సిబ్బందితో కలిసి శ్రీరామచంద్రుని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదంలో పొందారు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో మంచి వర్షాలు పడి మంచి పాడిపంటలు పండాలని కోరుకున్నారని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ మహోత్సవంలో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని ఏర్పాట్లలో సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల లక్ష్మీ బాలయ్య,. కల్హే ర్ సర్పంచ్ కోడి గంగారం,.ఉప సర్పంచ్ పి. మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎం. వీర్శెట్టి, సంగమేశ్వర్ పంతులు. ప్రత్యేక ముఖ్య అతిథి తార్ల వీరయ్య, మల్ దొడ్డి తుకారం, సీనియర్ జర్నలిస్ట్ డి. రమేష్ గౌడ్, పి. నారాయణ. నవయు నాయకుడు. పి. నాగరాజ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. అందరి సహకారంతో శ్రీ సీతారామచంద్ర స్వామి 3వ వార్షిక కళ్యాణ మహోత్సవం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





# జోగిపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ హెచ్చరిక
- స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిల విడుదల చేయాలి
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్

**అందోల్, (ప్రజాజ్యోతి):** విద్యార్థుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శు క్రవారం జోగిపేట పట్టణంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పలు విద్యాసంస్థల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టి, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10,500 కోట్లకు పైగా పేరుకుపోయాయని ఆరోపించారు. ఈ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు పూర్తి ఫీజులు చెల్లించిన తర్వాతే హాల్‌టికెట్లు ఇస్తామని విద్యార్థులను ఒత్తిడికి గురిచేయడం బాధాకరమని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉ పాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలోని సుమారు 24 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకే పరిమితం చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన అమలైతే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్య మరింత దూరమవుతుందని, వేలాది మంది ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని విమర్శించారు. ప్రభుత్వం విద్యను హక్కుగా కాకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా మార్చే విధానాలు అవలంబిస్తోందని, దీనివల్ల సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వరుణ్, నాని, ప్రవీణ్, శ్రీకాంత్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







## బంధం వాగు పై అనుమతులు లేకుండానే బ్రిడ్జ్ నిర్మాణం పనులు

- నిర్లక్ష్యంగా ఉన్న ఇరిగేషన్ అధికారులు
- జిల్లా అధికారులు ఆదేశించిన చర్యలు శూన్యం

**కొండాపూర్ ప్రజా జ్యోతి** భూ యజమాలతో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై అనుమతుల్లేకుండానే బంధం వాగుపై ఇరిగేషన్ అనుమతులు లేకుండానే బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని మనసంపల్లి గ్రామ బంధం వాగు సుమారు మూడు కిలోమీటర్లు రా పెద్దవాగు. ఈ వాగు మహితాబ్ఖన్ గూడం నుండి మన్సన్ పల్లి మీదుగా మహాలింగాపురం నుండి మూసి లోకి వెళు _ంది. ఈ పెద్ద వాగు పై అక్రమంగా నిర్మిస్తున్న బ్రిడ్జిపై ఇరిగేషన్ అధికారులు ఇకనైనా స్పందించి పనులు ఆపేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### ఎస్ఐఆర్ ప్రక్రియను

## పరిశీలించిన తహశీల్దార్ అశోక్

**కొండాపూర్ ప్రజాజ్యోతి** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తహశీల్దార్ అశోక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటి ఫారాల నమోదు తీరును తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జిపిఓ రాఘవేందర్,అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.



### డిజిఐఐసి పారిశ్రామిక వాడల కోడలి

## వద్ద దీపాలేక అవస్థలు పడుతున్న జనాలు

- సంవత్సర టాక్సీ వసూలు చేస్తున్న
- సంవత్సరానికి ప్రభుత్వానికి టాక్స్ చెల్లించిన మా బాగోగులు చూస్తలేరని
- టిజిఐఐసి వాళ్లపై పరిశ్రమ యజమానియాలు మండిపడుతున్నారు
- ఐలా అధికారం నిర్లక్ష్యంతోనే పరిశ్రమలను చిన్నచూపు చూస్తున్నారు
- వీధిలైట్లు లేక అవస్థలు పడుతున్న పట్టించుకోకపోవడం టిజిఐఐసి వారి నిర్లక్ష్యం



**మనోహరాబాద్, జూలై 10( ప్రజా జ్యోతి )** మండలంలోని కళ్ళకల్ ముప్పిరెడ్డిపల్లి ప్రధాన కూడలి వద్ద వీధిలైట్లు లేక అవస్థలు పడుతుంటే టి జి ఐ సి వాళ్ళు నిర్లక్ష్యం వహిస్తూ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారని రాత్రి వెళ్లే కార్మికులు మండిపడుతున్నారు గురువారం రాత్రి వీధిదీపాలు లేని ఖాళీగా ఉన్న స్తంభాల ఫోటో ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కింది ఇప్పటికైనా అసోసియేషన్ పేర్లతో సి ఎస్ ఆర్ నిధులు లేకుండా గ్రామాలకు ప్రభుత్వం పని చేస్తుందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్న ప్రభుత్వానికి సంవత్సరానికి టాక్స్ చెల్లిస్తూ అయినా కూడా వీధిలైట్లు లేకపోతే ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యత అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ ప్రజల యోగక్షేమాలు చూడకు అధికారులు ఎందుకు ఉన్నారని పలువురు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- తొగుట మండల పిఆర్టియు శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాం చంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి






**తొగుట, జులై 10 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తొగుట మండల పిఆర్టియు శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం తొగుట మండలంలోని వివిధ పాఠశాలలో పిఆర్టియు టిఎస్ తోగుట మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పిఆర్టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్లగుర్ల రామచంద్రారెడ్డి, బత్తుల సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే యాభై శాతం ఫిట్మెంట్ తో పిఆర్సిని ప్రకటించాలని, హెల్త్ కార్డులను ఇచ్చి అన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో నగదు రహిత వైద్య చికిత్సలను ప్రారంభించాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులకు వారి బెనిఫిట్స్ తక్షణమే అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి మెడికల్ బిల్లులు, సరెండర్, డిఎ ఏరియర్స్ బిల్లులు ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకటించినట్లుగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హనుమారెడ్డి, అంజిరెడ్డి, గౌరవ రెడ్డి, కిష్టయ్య జిల్లా నాయకులు రాంబాబు, భాస్కర్ రెడ్డి, రవీందర్, శ్రీధర్, సిద్దేశ్వర్, పరమేశ్వర్, శంబురెడ్డి, యాదయ్య, సుఖేందర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా దుద్దెడ చేనేత సహకార సంఘం ఎన్నికలు



**కొండపాక, జూలై 10( ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి , విక్రయ సంఘం పాలకమండలి ఎన్నికలు గురువారం అట్టహాసంగా సాగాయి. ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు కొనసాగాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు జరిగింది. ఓట్ల లెక్కింపు అనంతరం 9 మంది డైరెక్టర్లకు గాను ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి సతీష్ రెడ్డి తెలిపారు. ఎన్నికల అనంతరం చైర్మన్, పాలకమండలి ఎన్నికను ఆదివారంకు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ ఓరాహోరీగా సాగిన ఎన్నికల్లో దుద్దెడ గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్, బొజ్జ నరేందర్, వైద్యుల లక్ష్మీనారాయణ, బొజ్జ లలిత, సిరిసినగండ్ల గ్రామానికి చెందిన గంగుల గణేష్, రాజగిరి వీరేశం, కొండపాక కు చెందిన పులగం కిష్టయ్య, మర్పడగా గ్రామానికి చెందిన లగిశెట్టి ఆంజనేయులు, బక్రీచెప్యాల గ్రామానికి చెందిన గడ్డమీది సత్తవ్వ లను ఎన్నికలలో మెజార్టీ ఓట్లను కైవసం చేసుకుని డైరెక్టర్లుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మొత్తం 9 గ్రామాలకు 147 ఓట్లకు గాను 133 ముంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పేదల సొంతింటి కలే ధ్యేయం

- 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం



**చేర్యాల జూలై10 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని చేర్యాల 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన లబ్ధిదారురాలు ఫహీమా ఇంటి నిర్మాణానికి 12 వ వార్డు కౌన్సిలర్ లబ్ధిదారులతో కలిసి శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డిల ప్రత్యేక సహకారంతో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ పొతుగంటి ప్రసాద్, కొమ్ము రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్, శనిగారి బిక్షపతి, మాచర్ల వెంకట్, తుమ్మలపల్లి సంతోష్, ఎండీ అసద్, యాకూబ్ ,వార్డు ఆఫీసర్ అనిల్, హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది గైర్హాజరపై కలెక్టర్ ఆగ్రహం

- సమయపాలన పాటించని ఆరోగ్య సిబ్బందిపై చర్యలు తప్పవు
- కొండపాక పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కొండపాక జూలై 10 (ప్రజా జ్యోతి):-** ప్రభుత్వం ఆసుపత్రులలో సమయ వేళలు పాటించని డాక్టర్లు, ఇతర సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి కె. హైమావతి జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి ఉదయం 9:58 నిమిషాలకు అటెండర్ తప్ప మెడికల్ ఆఫీసర్ నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు గైర్హాజరపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సమయ వేళలు పాటించని వైద్యులు కిందిస్థాయి సిబ్బంది అందరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. గ్రామీణ నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయడం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిందని, ప్రతి ఒక్కరు ఓపికగా, రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్య కార్యక్రమాలు

- సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్ • తొగుట మండల కేంద్రంలో సీఐటీయూ మండల సదస్సు



**తొగుట, జులై 10 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా తోగుట మండల కేంద్రంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ అధ్యక్షతన శుక్రవారం సిఐటియు మండల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి జులై నెల అంతా గ్రామగామాన చైతన్య కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని, లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మికులందరికీ నెల ఇరవై ఆరు వేల రూపాయలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణ వలన రైతాంగానికి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అలాంటి విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మారుస్తూ పేరు వీబీజీ రామ్ జీ చట్టం పేరును వెంటనే రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గా పేరును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు, చిన్న మధ్య తరగతి ప్రజలపై భారం పడే విద్యుత్ బారాలు స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులను, ఉపాధి హామీ కూలీలను, వ్యవసాయ కూలీలను కార్మికులను ఐక్యం చేసి ఆగస్టు10న దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొగుట మండల కన్వీనర్ ఏ.వసంత నాయకులు హేమలత, లావణ్య, సాబేదా, అరుణ, జహన్నవి ,పుష్పలత, షరీన్, కవిత, స్వేచ్ఛ, లావణ్య, మాణిక్యం, నర్సింలు, యాదగిరి, సాయిలు, స్వామి, వివిధ గ్రామాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రావురూకుల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గొట్టం తిరుపతి రెడ్డి





**సిద్ధిపేట రూరల్, జులై 10 , (ప్రజాజ్యోతి):** సిద్దిపేట రూరల్ మండలంలోని రావురూకుల గ్రామంలో ఇటీవల జరిగిన రెడ్డి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం శుక్రవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. సంఘం అధ్యక్షుడిగా గొట్టం తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గడ్డం మహేందర్ రెడ్డి, కోశాధికారిగా పులగుల మధుకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గొట్టం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని రెడ్డి సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సహకారంతో సంఘానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి నూతన కమిటీ సభ్యులను అభినందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని రెడ్డి సంఘం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, సంఘ ఐక్యతే అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు మారెడ్డి రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూల బాలకిషన్ రెడ్డి, రూరల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బట్టు భాస్కర్ రెడ్డి, దోర్నాల సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, కిష్టాపూర్ సర్పంచ్ నరేందర్ రెడ్డి, పుల్లూరు రెడ్డి సంఘం నాయకులు ఇర్రి మైపాల్ రెడ్డి, బాపు రెడ్డి, చిన్నగుండెలి రెడ్డి సంఘం అధ్యక్షుడు గడిల రాజు రెడ్డి, మాధవ రెడ్డి, మల్లా రెడ్డి, రావురూకుల రెడ్డి సంఘం సీనియర్ నాయకులు గడ్డం శ్రీధర్ రెడ్డి, మారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పులగుల సంజీవ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మూసివేత వద్దు



**చేర్యాల,జూలై10(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు శుక్రవారం చేర్యాల మండల వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను తరగతులు బహిష్కరించారు. ప్రైవేటు పాఠశాలలు తెరుచుకోలేదు. విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు బడుల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల్ని వెంటనే అందజేయాలన్నారు. 16 వస్తువులతో కూడిన కిట్స్ అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను అందుబాటులోకి తేవాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రేషలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాల విలీనం పాఠశాలలను తగ్గింపు చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నిర్వహించి తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పోరండ్ల చందు, కరెడ్ల రంజిత్ రెడ్డి, ఎండీ. అజీమద్దిన్, వెంకట్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### తిప్పారంలో మెగా

## ఆయిల్‌పామ్ నాట్లు ప్రారంభం



**కొండపాక జూలై 10( ప్రజాజ్యోతి):** –కుకునూర్పల్లి మండలంలోని తిప్పారం గ్రామంలో శుక్రవారం జాతీయ తినదగిన నూనెల మిషన్––ఆయిల్‌పామ్ (టీవీజూ–ూ) ఆధ్వర్యంలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. రైతు సోమాలేటి వరలక్ష్మి వ్యవసాయ క్షేత్రంలోని మూడు ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్రప్ప, మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ పంటల వైవిధ్యీకరణతో పాటు అధిక ఆదాయం కోసం రైతులు ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీహరి, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు, డ్రిప్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**సిద్ధిపేట అర్బన్ , జులై 10 , (ప్రజాజ్యోతి):** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మిట్టపల్లి రైతువేదికలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మిట్టపల్లి క్లస్టర్ పరిధిలో 125 మంది రైతులను గుర్తించామని తెలిపారు. వీరు కనీసం ఒక ఎకరా విస్తీర్ణంలో రెండు సంవత్సరాల పాటు నాలుగు పంటకాలల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో కృషి సఖిల ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానాలు, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇవ్వడంతో పాటు నిరంతర పర్యవేక్షణ చేపడతామని వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యత గల పంటల ఉత్పత్తి, నేల సారాన్ని పరిరక్షించే పద్ధతులు, జీవామృతం, బీజామృతం, ఘన జీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, సాంకేతిక సలహాలు, ఇతర ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, కృషి సఖిలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీలుతో విద్యభ్యాసం పెంపు

- ప్రధానోపాధ్యాయులు బాసిత్

**దౌల్తాబాద్, జూలై10 (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు డిక్షనరీలతో విద్యాభ్యాసం సులభం అవుతుందని ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశామన్నారు. అలాగే విద్యార్థులకు ఫార్మాటివ్ అసెస్మెంట్ రికార్డులు ,డిక్షనరీలు , విద్యార్థులకు హోంవర్క్ నోట్ బుక్స్ లు పంపిణీ చేసేమన్నారు. అలాగే విద్యార్థులకు రాగిజావ ,పింగాణి బౌల్స్ పంపిణీ చేసామన్నారు. విద్యార్థుల బోధనాభ్యసన కార్యక్రమాన్ని ఉత్తేజితం చేయడం కోసం విద్యార్థులకు ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డులతో పాటు ఇంగ్లీష్, తెలుగు, హిందీ నోట్ బుక్స్ అందజేశామన్నారు. ఇంగ్లీష్,హిందీ పదజాలాభివృద్ధి కోసం డిక్షనరీలను, విద్యార్థుల్లో హీమోగ్లోబిన్ శాతాన్ని పెంచడం కోసం ఉద్దేశించిన రాగి జావ సేవనం కోసం పింగాణో బౌళ్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, మధురకవి, శ్రీధర్, యాదగిరి ,రాజు రమేష్, సాగరిక, చంద్రం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### సీజనల్ వ్యాధులు రాకుండా

## ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

– సర్పంచ్ పంజా స్వామి





**దౌల్తాబాద్, జూలై 10 (ప్రజాజ్యోతి)** సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాలి పాత్రల్లో నీరు ఉండకూడదు, నల్ల గుంతలలో నీరు నిలవకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. వర్షాకాలం లో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, అంగన్వాడి టీచర్ సరోజన ,ఆశ వర్కర్ రజిత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి





- ఎస్ ఐ ఆర్ సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టిన చైర్పర్సన్
- ఆదర్శ నగర్ పార్క్ వద్ద ఓటర్లకు అందుబాటులో ప్రత్యేక హెల్ప్ డెస్క్
- బిఎల్వోలకు సహకరించాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్రెడ్డి

**తాండూరు జులై 10 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలో కొనసాగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శకంగా చేయడం తో పాటు మరింతగా వేగవంతం చేయాలని తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి సూచించారు. శుక్రవారం రోజు ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమంలో తాండూర్ పట్టణంలోని ఆదర్శనగర్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో వద్ద ఓటర్లకు సూచనలు చేయడంతో పాటు నమోదు ప్రక్రియను వేఘవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఓటర్ల జాబితాను స్థానిక క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్డుల వారీగా బిఎల్ఏలు, బిఎల్ఓలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బిఎల్ఓ,బిఎల్ఏ లతో కలిసి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు. అదేవిదంగా ప్రజల వద్దకే పాలన అనే అంశంతో తాండూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా మున్సిపల్ సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఓటర్ల నమోదు కోసం తులసి నగర్, శాంతి నగర్, సాయిపూర్, ఆదర్శ నగర్ కు ప్రజలకు పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ అందరికీ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్రెడ్డి, బిఎల్వోలు, బిఎల్ఏలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కదం కదం తొక్కుతూ.. ఐక్యమత్యంతో ముందుకు వెళ్తూ

- తాండలల్లో కదిలిన ఉద్యమ దండు
- పచ్చని పంట పొలాలు పండే పొలాల్లో చెత్తబుట్టలు వద్దు
- ప్రజల ప్రాణాల కంటే మాకు ఏది గొప్పది కాదు
- దంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ
- వై ఎం తాండ, పులిచెర్లకుంట తండాలలో భారీ ర్యాలీ





**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి) :** పచ్చని పంట పొలాలు పండే పొలాల్లో చెత్తబుట్టలు వద్దు అని దంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ధ్వజమెత్తారు. సిద్దాపూర్ దంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఆయన వైయం తండా, పులిచెర్లకుంట తండాలలో పర్యటించారు. మహిళలు యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి దంపింగ్ యార్డ్ వల్ల జరిగే అనర్థాలు, నష్టం గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించమంటే డంపింగ్ యార్డ్‌ను మా నెత్తిన గుదిబండగా మోపుతున్నారని వాపోయారు. రాజకీయాలు చేయడానికి మేము రాలేదని డంపింగ్ యార్డ్ వాళ్ళ జరిగే నష్టాలు మాత్రమే చెప్పేందుకు వచ్చామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రాదు రానివ్వమని చెప్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జీవో నెంబర్ 641 ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే విడుదల చేసిందని చెప్పారు. మనమంతా మేల్కొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించాల్సింది పోయి కనీసం వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మాకు మద్దతు తెలుపకుండా ఇంట్లో కూర్చుని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వడ్డే బాలయ్య, వైయం తాండ మాజీ సర్పంచ్ అరుణ రమేష్ నాయక్, నరేందర్ రెడ్డి, ఎస్ బి పల్లి ఉప సర్పంచ్ సున్నాల గణేష్, బాబు రాజ్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చా నాయక్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, కుమ్మరిగూడెం పాండు, వడ్డే మల్లేష్, వడ్డే మహేష్, మన్నే లక్ష్మయ్య, జామకాయల కృష్ణయ్య, దండు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్‌లో ఉద్రిక్త వాతావరణం

- జవహర్ నగర్ బయలుదేరిన మహిళలను అడ్డుకున్న పోలీసులు
- జవహర్ నగర్‌కు బయలుదేరిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య ను అరెస్ట్ చేసి
- అదుపులోకి తీసుకున్న కొత్తూరు పోలీసులు





**కొత్తూర్ జులై 10 (ప్రజాజ్యోతి) :** జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు స్వచ్ఛం దంగా వెళుతున్న భారతి జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీధర్, తదితర మహి ళలను, అడ్డుకున్న రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు. మహిళలకు మద్దతుగా నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీధర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తర లించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో సదరు ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ముందస్తు చర్యగా తదితరులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం సహించం - కలెక్టర్ దీపక్ తివారీ





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 10(ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరించారు. శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జూలై 20లోపు డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 15 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 శాతం పురోగతితో పాటు రోజుకు 100 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్, చెత్త సేకరణ వాహనాల ద్వారా ముందస్తు సమాచారాన్ని అందించి ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు. డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా అధికారులు స్వయంగా సందర్శించి సమీక్షించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఐకెపి ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సహకారం తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని స్పష్టం చేశారు. శని, ఆదివారాల్లో పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనా లని, ఈ నెల 13వ తేదీ ఉదయం లోపు కనీసం 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అధికారులు సెలవులు తీసుకోరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పీ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, మెప్మా పీడీ రవికుమార్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, డిడబ్ల్యూఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పిలుపుతో పరిగిలో విద్యాసంస్థల బంద్

- ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం
- జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్





**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంద్‌కు మద్దతుగా శుక్రవారం పరిగి మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాల ఏర్పాటు, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు, ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టుల భర్తీ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ ఉపాధ్యక్షుడు సమీర్, సహాయ కార్యదర్శి భాను, డివిజన్ కమిటీ సభ్యులు చరణ్, అనిల్, వినయ్, నవీన్, ఆకాష్, రోహిత్, జోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు కంజర్ల విజయలక్ష్మి?

- ఫౌండేషన్ పేరుతో గ్రామాలలో దూసుకుపోతున్న కంజర్ల విజయలక్ష్మి - చాపకింద నీరుల మహిళలకు చేరువ
- యువత ఆకర్షిస్తున్న సేవా కార్యక్రమాలు - రాజకీయమా? సేవ ఫౌండేషన్ మాత్రమేనా?
- మహిళలకు శ్రీమంతాలు వస్త్రాలు గిఫ్టులు పంపిణీ - గుండెపోటు వచ్చేవారికి సిపిఆర్ అవగాహన సదస్సు
- స్థానిక రాజకీయాల్లో చర్చనీ అంశంగా మారిన కార్యకలాపాలు







**బషీరాబాద్ జులై 10 ప్రజాజ్యోతి :** ఎవరు కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ పేరుతో గ్రామాలలో తిరుగుతూ దూసుకుపోతున్న కంజర్ల విజయలక్ష్మి బషీరాబాద్, యలాల్ పెద్దేముల్ మండలంలో గ్రామీణ ప్రాంతంలో మహిళలకు చాప కింద నీరుల చేరువవుతున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం తో పాటు యలాల్, పెద్దేముల్ పరిసర గ్రామాలలో కంచర్ల విజయలక్ష్మి పేరు ఇటీవల విస్తృతంగా వినిపిస్తుంది. ఫౌండేషన్ పేరుతో వివిధ గ్రామాలలో మహిళలు యువతను కలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు శ్రీమంతాలు వస్త్రాలు పంపిణీ, గిఫ్ట్, గుండె పోటు వచ్చేవారికి సిపిఆర్ అవగాహన సదస్సులు దేవాలయ కు విరాళాలు, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మహిళలతో సమావేశంలో యువత తో అవగాహన కార్యక్రమాలు సామాజిక అంశాలపై చర్చలు నిర్వహిస్తున్న ప్రజలకు చేరువవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో ఆమె కార్యకలాపాలు చర్చనీయాంశంగా మారాయి. పొలాలలో మహిళలు పనిచేస్తుంటే అక్కడ నేరుగా వెళ్లి కలవడం నాట్లు వేయడం ఆప్యాయంగా పలకరించడం జరుగుతుంది, కంచర్ల విజయలక్ష్మి లేదా ఆమె ఫౌండేషన్ నుంచి రాజకీయ ప్రవేశం పై ఎలాంటి అధికార ప్రకటన వెలబడలేదు ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భూభారతి - భూసర్వే

- డిజిటల్ సర్వేకు గ్రామస్తులు సహకారం అవసరం
- నవాంద్గి గ్రామ భూ విస్తీర్ణం 2323 ఎకరాలు - ప్రభుత్వ భూమి 166 ఎకరాలు
- నదులను వాగులను పొనాధులను చెరువులను కూడా సర్వే
- భూభారతి భూ సర్వే అవగాహన సదస్సులో - జిల్లా సర్వే అధికారి మధుసూదన్





**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి :** భూభారతి భూ సర్వే డిజిటల్ సర్వే విజయవంతం కావాలంటే గ్రామస్తులందరూ పూర్తి సహకారం అందించా లని వికారాబాద్ జిల్లా సర్వే అధికారి మధుసూదన్ కోరారు శుక్రవారం నవాంద్గి రైతు వేదికలో నవాంద్గి గ్రామ రైతులతో భూభారతి భూ సర్వే అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నిజం పరిపాల నుంచి ఉన్నటువంటి పహనీలు వంటివి ఉన్నాయి అవి చినిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి పరిస్థితిలకు అనుకూ లంగా ప్రభుత్వం భూ సర్వే ఏర్పాటు చేయడం జరిగింది. నవాంద్గి గ్రామం మొత్తం భూ విస్తరణ 2323 ఎకరాలు కాగా అందులో 166 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ముందుగా భూ సర్వే హద్దులను చేయడం జరుగుతుంది పక్కనున్న భూములవారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. అని అన్నారు. ప్రభుత్వ భూములతో పాటు నదులను వాగులను పొనాధు లను చెరువులు మరి ఇతర ప్రజా ఉపయోగములను కూడా ఆధునిక డిజిటల్ సాంకేతికతో సర్వే చేసి రికార్డులను కచ్చితంగా రూపొందిస్తామని చెప్పారు. డిజిటల్ సర్వే ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెరగడంతో పాటు భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని పేర్కొన్నారు గ్రామస్తులు సర్వే బృందాలకు అవసరమైన సమాచారం అందించి సర్వే సమయంలో సహకరించలని విజ్ఞప్తి చేశారు భూ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములు రక్షణ భూహక్కుల పరిరక్షణ మరింత సమవర్తనంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ షాహిదాబేగం, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సర్వేర్ శ్రీహరి, ప్రభాకర్, జ్యోత్స్న, రాజుకులకర్ణ, డైరెక్టర్ హనుమంతు, రెవెన్యూ సిబ్బంది, నవాంద్గి గ్రామం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వివి ఫోన్సెకా చతుర్ద వర్ధంతి





- 50 మంది యువకులతో రక్తదాన శిబిరం
- ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్
- ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు

**బషీరాబాద్ జులై 10 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రముఖ వైద్యుడు డాక్టర్ వివి ఫోన్సెకా చతుర్ద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 50 మంది యువకులు రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ హాజరై డాక్టర్ వివి ఫోన్సెకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాతలను అభినందించారు. డాక్టర్ వివి ఫోన్సెకా శిష్యుడు ,ఆర్.ఎం.పి డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ డాక్టర్ వివి ఫోన్సెకా సమాజానికి అందించిన సేవలు వైద్య సేవలు చిరస్మానియామని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చు అని యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అనూఫ్ హనుమంతు, రియాజ్, జనార్ధన్ గౌడ్, షేక్ సైబన్, రఘు, రాజేష్, షంషు, మొగులప్ప, రిపోర్టర్స్ సైమన్, నర్సింలు, రామ్ రెడ్డి, నర్సింలు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వద్ద ట్రాఫిక్ నియంత్రించాలి

తాండూర్ డీఎస్పీకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్వీ



**తాండూరు జులై 10 ప్రజాజ్యోతి :** తాండూర్ పట్టణంలోని వివిధ పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రత కోసం ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్వి ప్రతినిధుల బృందం తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య ను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలల వద్ద విద్యార్థుల రాకపోకల సమయంలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఉదయం సాయంత్రం వేళల్లో భారీ వాహనాలను నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 8గంటల 30 నిముషాల నుంచి 9 గంటల30 నిముషాల వరకు, సాయంత్రం 3:55 గంటల నుంచి 5 గంటల వరకు వాహనాలను నిలిపివేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తాండూర్ డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ గత వారం రోజుల క్రితమే వాహనాలను నిలిపేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డీఎస్పీని కలిసిన వారిలో బిఆర్ఎస్వి ప్రతినిధులు దత్తు, వినోద్ కుమార్, షాహెబ్, భాను, గణేష్,రాజేష్ కుమార్, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు ఏర్పాటు






**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి) :** ఉచిత వైద్య శిబిరాల నిర్వహణతో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మేలు జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..కాలంలో గుండె జబ్బులు విపరీతంగా పెరిగాయని, హార్ట్ స్ట్రోక్‌తో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.

ఇటీవల గుండెపోటు గురైన వెంటనే సీపీఆర్ ను చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య శిబిరంలో భాగంగా 300 మందికి బిఎంటి, షుగర్,బిపి, ఈసీజీ,వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి రూ.20 వేల ఆర్థిక సాయం

గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్



**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు సంఘం ప్రతినిధులు శుక్రవారం నగరంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ అధ్యక్షుడు తోకల శంకర్ గంగపుత్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ సారంగాపురం మండలం రేచపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశాసినట్లు చెప్పారు. అలాగే ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో జరుగుతున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రూ. 5,116 విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల లచ్చయ్య, తోకల నరసయ్య, జుంబర్తి రాజ నరసయ్య, రేచపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు జుంబర్తి నరసయ్య, ఉపాధ్యక్షుడు బింగి రాజాం, ప్రధాన కార్యదర్శి పాకాల గంగాధర్, దొంతాపూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పందిరి సుధాకర్, ఉపాధ్యక్షుడు కొంద్ర రాజన్న, ప్రధాన కార్యదర్శి మాటూరి నర్సయ్యతో పాటు గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై డీఈఓ వెంటనే దృష్టి సారించాలి: మెంగని మనోహర్

ముస్తాబాద్, జూలై 10 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ జెడ్పీహెచ్ఎస్‌లో గతంలో బాలికల, బాలుర పాఠశాలలు వేర్వేరుగా నిర్వహించబడేవి. బాలికల పాఠశాలలో సుమారు 255 మంది, బాలుర పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉండేవారు. గత ఏడాది నుంచి గ్రౌండ్ తదితర కారణాలతో రెండు పాఠశాలలను కలిపి తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో మొత్తం విద్యార్థుల సంఖ్య సుమారు 430 మంది ఉండేది.
ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాల్సి ఉండగా, ఆశ్చర్యకరంగా సుమారు 52 మంది విద్యార్థులు తగ్గినట్లు తెలుస్తోంది.



దీనికి కారణాలు ఏమిటి? ఉపాధ్యాయుల సమన్వయ లోపమా, పాఠశాల నిర్వహణలో లోపాలా, లేక ఇతర కారణాలా అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు ఈ పాఠశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుకుని పాఠశాల కళకళలాడేది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గడం ఆందోళన కలిగించే విషయం.
జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంటనే ఈ అంశంపై దృష్టి సారించి, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను పరిశీలించి, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ కోరారు.

## బసంత్‌నగర్ పీహెచ్‌సీలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

...హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. పవిత్ర

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 10 ప్రజాజ్యోతి: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలోని బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. పవిత్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేగంగా పెరుగుతున్న జనాభా ప్రపంచవ్యాప్తంగా అనేక సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలకు




దారితీస్తోందని అన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రతి దంపతికి అవగాహన కల్పించడం ద్వారా తల్లి, శిశు ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని వివరించారు.
ఆరోగ్యవంతమైన కుటుంబం, సమతుల్య జనాభా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కుటుంబ నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అన్ని సేవలు, సలహాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్యుల సూచనల మేరకు తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించాలని సూచించారు.
అనంతరం జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమం, తల్లి–శిశు ఆరోగ్యం, మహిళల సాధికారత, యువతలో ఆరోగ్య అవగాహన వంటి అంశాలపై వైద్య సిబ్బంది ప్రత్యేకంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా జనాభా నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవాని, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను డాక్టర్ వై. పవిత్ర అభినందించారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో అప్రమత్తంగా ఉండాలి.. బూత్ స్థాయి ప్రతినిధులకు బీఆర్ఎస్ నాయకుల దిశానిర్దేశం

ముస్తాబాద్, జూలై 10: ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ నేపథ్యంలో పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పార్టీకి ఎలాంటి



నష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా నాఫ్స్‌కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితా పరిశీలనలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించి ఓటరు జాబితాలోని వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. బూత్ స్థాయి ప్రతినిధులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రతి అర్హ ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాఫ్స్‌కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కొమ్ము బాలయ్య, సర్వర్ పాషా, ఏద్దండి నర్సింహా రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు, అన్ని గ్రామాల బూత్ స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలకం

- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలకం
- కరీంనగర్ కమిషనరేట్‌లో నిఘా విస్తరణ
- మరో 700 కెమెరాలకు ప్రణాళిక
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, జూలై 10, (ప్రజాజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల నిఘా అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు.కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి గ్రామం,పట్టణాన్ని సీసీ కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకురావడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు.కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట,పరువెల్ల,గునుకుల కొండాపూర్ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 21 సీసీ కెమెరాలను శుక్రవారం సీపీ ప్రారంభించారు. ఖాసీంపేటలో 9,పరువెల్లలో 8,గునుకుల కొండాపూర్‌లో 4 కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను సీపీ ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు,గ్రామ ప్రజలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు.కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని,రాబోయే



రోజుల్లో మరో 700 కెమెరాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని సీపీ తెలిపారు. యువత సైబర్ నేరాలు,ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.గేమింగ్ అలవాట్లతో పలువురు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తీవ్ర పరిణామాలకు గురవుతున్నారని,తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని కోరారు. రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం 'రహవీర్ పథకం' ద్వారా రూ.25 వేల నగదు బహుమతి అందిస్తుందని సీపీ వెల్లడించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాసీంపేట సర్పంచ్ చంద్రయ్య, పరువెల్ల



సర్పంచ్ లక్ష్మి –రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలకు సీపీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సీఐ బొల్లం రమేష్,గన్నేరువరం ఎస్సై ఆవుల నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల "విభావరి"

కరీంనగర్ టౌన్, జులై 10 (ప్రజాజ్యోతి ) అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన "విభావరి" సాంస్కృతిక కార్యక్రమం శుభం గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయాలను సాధించగలరని అన్నారు. తల్లిదండ్రులకు, విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రారంభం నుంచి నాణ్యమైన విద్యను అందిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని ఆయన తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అత్యధిక సీట్లు సాధించిన విద్యార్థులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులు క్రమం తప్పకుండా పునశ్చరణ చేసుకోవాలని, తద్వారా ఏ పరీక్షనైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని విజయాలు సాధించగలరని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు






అనుగుణంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రణాళికలు రూపొందిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని చెప్పారు.విభావరి కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నృత్యాలు, కళా ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అల్ఫోర్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

### సాదా బైనామా–భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

కరీంనగర్ బ్యూరో,జూలై 10 (ప్రజాజ్యోతి ) జిల్లాలో చేపడుతున్న భూముల సర్వే, రీ–సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సాదా బైనామా–భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి అంశంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో భూముల సర్వే, రీ–సర్వే, భూభారతి–సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన భూముల సర్వే నంబర్లపై రీ–సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో భూముల సర్వే నంబర్లపై సర్వే చేపడుతున్నామని, ఇప్పటికే ఏడు గ్రామాల్లో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 94,637 ఎకరాల భూముల సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్న కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరిని చేరుకోవాలని ఆదేశించారు. అందరికీ ఎనిమరేషన్ దరఖాస్తులు అందేలా చూడాలన్నారు. ప్రతి 10 మంది బీఎల్‌వోలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించి , నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మోబిన్, కాళీచరణ్, మాధవితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లి సర్పంచ్ మాశేటి లక్ష్మణ్ మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

ముస్తాబాద్, జూలై 10: ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మాశేటి లక్ష్మణ్



అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సమావేశమై, మాశేటి లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాశేటి లక్ష్మణ్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ప్రజాప్రతినిధి అని కొనియాడారు. గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించిన ఆయన మరణం చిప్పలపల్లి గ్రామానికే కాకుండా ముస్తాబాద్ మండలానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. మాశేటి లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ నాయకులు ప్రార్థిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాఫ్స్‌కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాశేటి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శాయంపేటలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

ధర్మారం,జూలై 10(ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం శాయంపేట గ్రామంలో ఏంఎన్ఆర్ఈజిఎస్ రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి శుక్రవారం ప్రారంభించారు.రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఉపయోగపడుతుందని, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల రజిత–రాకేష్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,వార్డు సభ్యులు ఆకునూరి మల్లేష్, చెన్నెల్లి సత్తయ్య, ఐలవేని కనకమ్మ–అంజయ్య, కాంపెల్లి ఈశమ్మ, అంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు భూపతి రెడ్డి, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు బొడిగే నర్సయ్య, కూస శేఖర్, బొడిగే మొండయ్య, బొడిగే ఎల్లయ్య, అలువోజు సత్తయ్య, దయ్యాల పోషయ్య, నేరేళ్ల



శంకరయ్య, చెన్నెల్లి పోచమల్లు,తోగరు ప్రభాకర్, బొలిశెట్టి మల్లన్న, దయ్యాల మల్లయ్య, బద్దం పారిజాత, కోటగిరి వెంకటస్వామితో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ బీఎల్‌ఏ-లకు అవగాహన సదస్సు

ముస్తాబాద్, జూలై 10 ( ప్రజా జ్యోతి ): భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏ–లకు అవగాహన సదస్సు



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక ఓటర్ల జాబితాను పటిష్టంగా రూపొందించేందుకు బీఎల్ఏ–లు బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలు తప్పులు లేకుండా నింపేలా అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, కామెటికారి పద్మ, దొరగండ్ల చంద్రశేఖర్, వినయ్, అనిల్ మెంగని, పల్లె తిరుపతి, నరసింహాచారి, లింగం, సునీల్, ప్రవీణ్, శ్యామ్, అజయ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్

### జిల్లాలో 102 ఎకరాల్లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 10 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగు రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ఉపయోగపడుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో భాగంగా శుక్రవారం 102 ఎకరాల్లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రైతు గౌరవెల్లి రవీందర్‌రావు 4.5 ఎకరాల పొలంలో నిర్వహించిన నాట్ల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులు, అధిక ఆదాయం పొందుతున్నారని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను ఉద్యానశాఖ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సాంకేతిక సూచనలు అందిస్తోందన్నారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని పేర్కొన్నారు. పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం, తోటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కేషు కల్యాంకర్, ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, జూలై 10 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే. మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.



అనంతరం రాష్ట్ర నాయకులు కనమేని చక్రధర్ సమక్షంలో, మండల మాజీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డితో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కే.కే. మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కే.కే. మహేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# జనక్ ప్రసాద్ పట్టుదల భవిష్యత్తుకు భరోసా

● సత్తుపల్లి బ్లాక్-3ను కూడా సింగరేణి సంస్థకు కేటాయించాలి

● ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు





**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్,మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిరంతర కృషి, పట్టుదల ఫలితంగానే తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించే ప్రక్రియ వేగం పుంజుకుందని, సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు తెలిపారు.తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బొగ్గు శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి జనక్ ప్రసాద్ పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ విజ్ఞప్తికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించే దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.అదేవిధంగా, సత్తుపల్లి బ్లాక్--3ను కూడా సింగరేణి సంస్థకే కేటాయించాలని బి. కోటేశ్వరరావు కోరారు. ఈ బ్లాక్‌ను కూడా సింగరేణికి అప్పగిస్తే సత్తుపల్లి ప్రాంత అభివృద్ధితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. బొగ్గు బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణి సంస్థ విస్తరణకు, బొగ్గు ఉత్పత్తి పెరుగుదలకు, కార్మికుల ఉపాధి భద్రతకు మరియు సంస్థ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్మికుల సంక్షేమం, సింగరేణి అభివృద్ధి, భవిష్యత్ తరాల ఉపాధి భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు జనక్ ప్రసాద్ అని కొనియాడిన బి. కోటేశ్వరరావు, ఆయన చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

# ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆర్టిసి రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం

● జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని ఖమ్మం ఆర్ఎంకు వినతిపత్రం అందించిన ఖమ్మం జిల్లా టి డబ్ల్యు జె ఎఫ్ హెచ్ 2843 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు కూడా సేవలందిస్తున్న విషయం తమరికి తెలిసిందే. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అయితే గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల జర్నలిస్టులకు భారమవుతుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈ 1/3 చార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారు. అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరం. కావున దయచేసి జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు వెళ్ళే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా ఈ సదుపాయం కల్పించాలని టిడబ్ల్యుజేఎఫ్ హెచ్ 2843 జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి అర్వపల్లి నగేష్, తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, గంటేల కుమార్, నగర అధ్యక్షులు కప్పల మధు, నగర ప్రధాన కార్యదర్శి ఎలిసెట్టి రామకృష్ణ ,గుజ్జు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వీర్వాదసభకు 66 బస్సులు

● వేంసూరు మండలం నుండి భారీగా తరలిన ప్రజానీకం





**వేంసూరు జూలై 10 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీలలో రైతు ఆశీర్వాద సభకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగ మయి దయానంద్ విజయకుమార్ ఆశీస్సులతో వివిధ గ్రామ పంచాయతీల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులలో అభిమానులు రైతులు తరలి వెళ్లారు. ఒక్కో గ్రామపంచాయతీ నుండి మూడు బస్సులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్ లు పార్టీ కార్యకర్తలు అభిమానులు రైతులు విరివిగా పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ ప్రశాంతం




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎదులాపురం, జలగం నగర్, నాయుడుపేటతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద ఏఐఎస్ఎఫ్ సంఘం యువకులు బంద్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం వంటి అంశాలపై నినాదాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు మెడకంటి అభిరామ్ రెడ్డి, సంఘం నాయకుడు జిల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య పై నమ్మకం కల్పించాలి

● ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి

● పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలి

● కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

● ప్రభుత్వ పాఠశాల కళాశాలలు సంపూర్ణ బంద్ పాటించాయి

● ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల సమితి ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**బోనకల్, జులై 10 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ విద్యపై నమ్మకం కల్పించాలని, ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల కన్వీనర్ ఇండ్ల సుధాకర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల బంద్ సంపూర్ణం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ, లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్య రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కొలువుదీరి 3, సంవత్సరాలు కావస్తున్నప్పటికి కనీసం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం అత్యంత బాధాకరమని వారు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను కళాశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాలు స్థానంలో సొంత భవనాలు నిర్మించి గురుకుల సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10, వేల కోట్ల పైచిలుకు పెండింగ్ బకాయలను తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ బంద్ కు సహకరించిన విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులకు మేధావులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో. మండల నాయకులు మడుపల్లి గోపి ఇండ్ల సంతోష్ తాళ్లూరు అభిలాష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యాసంస్థల బంద్ విజయవంతం..

## విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్





**అశ్వపల్లి.జూలై10(ప్రజా జ్యోతి)** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా అశ్వపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో బంద్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి తాళ్లపల్లి వినయ్ మాట్లాడుతూ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను క్లస్టర్లుగా కుదించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే అరిఫ్, మహేష్ తదితర విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దాసుతండాలో ఇంటింటా ఆనందం.. ఎమ్మెల్యే చేతుల మీదుగా గృహప్రవేశం

● పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు





**టేకులపల్లి,జూలై10,ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శుక్రవారం టేకులపల్లి మండలం దాసుతండా గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చతండా, సింగ్యతండా గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.లచ్చతండాకు చెందిన ఇస్లావత్ కరుణ--బిచ్చు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సింగ్యతండాకు చెందిన సునావత్ లచ్చిరాం--మమత దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్థానిక సర్పంచ్ భూక్యా చందర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### చింతలంక, బిల్లుడుతండాల్లో

# కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీల ఎన్నికలు

● గ్రామస్థాయి నుంచే పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: కోరం సురేందర్

**టేకులపల్లి,జూలై 10,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని చింతలంక, బిల్లుడుతండా గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీల ఎన్నికలు శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు చింతలంక సర్పంచ్ కంగాల లక్ష్మి, బిల్లుడుతండా సర్పంచ్ బానోత్ లక్ష్మి--మంగ్యా నాయక్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ కండువాలు కప్పి అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.చింతలంక గ్రామశాఖ అధ్యక్షుడిగా భూక్యా పవన్, బిల్లుడుతండా గ్రామశాఖ అధ్యక్షుడిగా బానోత్ జగ్య ఎన్నికయ్యారు. ఇరు గ్రామాలకు చెందిన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారులు, ప్రచార కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.





# కాచనపల్లి సబ్‌సెంటర్‌లో ఏఎన్‌సీ క్లినిక్ నిర్వహణ

● గర్భిణీలకు సమగ్ర ఆరోగ్య అవగాహన: డాక్టర్ తరుణ్



**అశ్వపల్లి,జూలై10(ప్రజాజ్యోతి)** కాచనపల్లి సబ్‌సెంటర్ పరిధిలో శుక్రవారం ఏఎన్‌సీ (అంటేనేటల్ కేర్) క్లినిక్‌ను నిర్వహించి గర్భిణీలకు ఆరోగ్య పరిరక్షణపై వైద్య అధికారి ఏం.తరుణ్ సమగ్ర అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి గర్భిణీ తప్పనిసరిగా నిర్ణీత సమయాలకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గర్భధారణ సమయంలో స్కానింగ్ చేయించుకోవడం వల్ల శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ఐరన్, ఫోలిక్ యాసిడ్(ఐఎఫ్ఏ) మాత్రలను వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించడంతో పాటు తల్లి, శిశువు ఆరోగ్యానికి మేలు జరుగుతుందని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గర్భిణీలు పరిశుభ్రమైన తాగునీరు, పోషకాహారం తీసుకోవాలని, అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా అనవసర ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతిరోజూ తగినంత విశ్రాంతి, నిద్రతో పాటు వైద్యుల సూచనల మేరకు తేలికపాటి వ్యాయామాలు చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. గర్భధారణ కాలంలో ఏవైనా అస్వస్థత లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు ఏం.తరుణ్ వైద్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని గర్భిణీలకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.



# కాంగ్రెస్ ప్రచారాసభగా రైతు ఆశీర్వాద సభ

మొదటిపేజీ తరువాయి..

నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు



రూ.1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం అని రేవంత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను చీల్చారు. ఇతర పార్టీలను కూడా లొంగదీసుకుని లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఎలా అయినా ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ విషయంలో వారు విజయం సాధించడానికి అవకాశం ఉందని రేవంత్ అన్నారు. ఇకపోతే రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు.

అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్లల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం. కల్వకుంట్ల కుటుంబంలో ఒకరంటే ఒకరికి నమ్మకం లేదు. కుళ్లు, కుతంత్రాలు, కుట్రలతో బయటకు వస్తున్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్లపై పడి తెగ తిరుగుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విషప్రచారం చేశారు. ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.. సలసల మాడిపోతారు. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పారు. ఇప్పుడు పొంగులేటి 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. బీజేపీతో హరీశ్ రావు మంతనాలు జరుపుతున్నారో, లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలి. కారు పార్టీలో ఉంటావో లేదో కేసీఆర్‌పై ఒట్టేసి హరీశ్ రావు చెప్పాలి. తాటిచెట్టంత పెరిగినా ఆయనకు బుర్రలో గుజ్జు లేదు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని కేటీఆర్ చెల్లెలే చెబుతున్నారని తెలిపారు.

తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు.

మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్ధాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

## 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదమైంది అమలు ఎప్పుడు?

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజా రెడ్డి

శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి): భారత పార్లమెంట్ 2023లో మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియమ్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా మహిళలు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించారు.అయితే చట్టం ఆమోదమై చాలా కాలం గడిచినా, మహిళలకు ఆ రిజర్వేషన్ ఇంకా అమల్లోకి రాకపోవడం ప్రతి భారతీయ మహిళను ఆలోచింపజేస్తోంది. మహిళల రాజకీయ సాధికారతను నిజంగా కోరుకుంటే, బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడం మాత్రమే కాదు, దానిని సకాలంలో అమలు చేయడం కూడా ప్రభుత్వ బాధ్యత.మహిళలకు ఇచ్చిన హామీ అమలులో ఎందుకు ఆలస్యం జరుగుతోంది? దేశ మహిళలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి.బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారత గురించి గొప్పలు చెబుతున్నప్పటికీ, మహిళా రిజర్వేషన్ అమలును జనగణన, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలతో అనుసంధానం చేయడం వల్ల అమలు వాయిదా పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ అంశంపై దేశ ప్రజలకు పూర్తి స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు; చట్టాలు చేసే శాసనసభలు, పార్లమెంట్‌లో సమాన భాగస్వామ్యం పొందే హక్కు వారికి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు.దేశ జనాభాలో దాదాపు సగం మహిళలే ఉన్నప్పుడు, వారి రాజకీయ ప్రాతినిధ్యం కూడా అదే స్థాయిలో ఉండాలి.



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

రంగారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బందు పిలుపులో భాగంగా జూలై 10న




హైదరాబాద్ జిల్లా మలక్పేట్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా సాగిందని ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్,చైతన్య యాదవ్ , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి నవీన్ ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు, నెర్లకంటి శ్రీకాంత్ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు, లెక్చరర్లు తదితర విద్యాశాఖ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యకు తగిన నిధులు కేటాయించి, మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక మహిళా సంఘాల ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజులను నియంత్రించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. విద్యార్థుల హక్కులను కాపాడే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జోసెఫ్ భాను, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా నాయకులు సుమన్ , రామ్ చరణ్,కరుణాకర్,కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బస్సు ఎత్తుకెళ్లిన తాగుబోతు

### టోల్‌గేట్ వద్ద అదుపుతప్పి సిమెంట్ దిమ్మెను ఢీకొన్న బస్సు

జనగామ,జూలై10(ప్రజాజ్యోతి): జనగామ జిల్లాలో మద్యం మత్తులో ఓ వ్యక్తి చేసిన నిర్వాకం కలకలం రేపింది. జనగామ ఆర్టీసీ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన అద్దె బస్సును ఎవరికి తెలియకుండా స్టార్ట్ చేసి తీసుకెళ్లాడు. సుమారు 21 కిలోమీటర్లు బస్సును నడిపించి చివరకు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ వాహనంలోనే తాళాలు వదిలేసి ఇంటికి వెళ్లాడు. ఇదే అవకాశంగా భావించిన పాలకుర్తి మండలం చెన్నూరుకు చెందిన డోజర్ డ్రైవర్ జిట్టబోయిన వెంకన్న మద్యం మత్తులో బస్సును స్టార్ట్ చేసి అక్కడి నుంచి సూర్యాపేట వైపు తీసుకెళ్లాడు. జనగామ నుంచి బస్సును నడిపిస్తూ వెళ్లిన వెంకన్న, దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి టోల్‌గేట్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ బస్సు అదుపు తప్పి సిమెంట్ దిమ్మెను ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించిన టోల్‌గేట్ సిబ్బంది అనుమానంతో వెంటనే దేవరుప్పుల పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దేవరుప్పుల పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని నిందితుడు వెంకన్నను బస్సుతో సహా అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతడిని జనగామ పోలీసులకు అప్పగించారు. అద్దె బస్సు యజమాని గంట గోపికృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి కేసు నమోదు చేశారు. నిందితుడు మద్యం మత్తులోనే బస్సును ఎత్తుకెళ్లాడా.? ఘటనకు దారితీసిన పూర్తి పరిస్థితులు ఏంటనే అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## కోహెడలో హోల్‌సేల్ చేపల మార్కెట్

### రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మాణం శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

రంగారెడ్డి,జూలై10(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేసారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధు, రంగారెడ్డి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్, ఫిషరీస్ అడిషనల్ డైరెక్టర్ మురలీకృష్ణ, అడిషనల్ కలెక్టర్ చంద్రా రెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు. తెలంగాణ మత్స్య రంగ చరిత్రలో మరో చారిత్రక ఘట్టంగా నిలిచే కోహెడలో అంతర్జాతీయ మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం శంకుస్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సముద్రతీర ప్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా అంతర్గత రాష్ట్రంలో ఇటువంటి ఆధునిక ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కావడం తెలంగాణకు గర్వకారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం, వారికి శాశ్వత ఉపాధి కల్పించడం, అంతర్జాతీయ మార్కెట్లకు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో సుమారు రూ.47 కోట్ల వ్యయంతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. 2025లో రాష్ట్రంలో సుమారు 4.20 లక్షల టన్నుల చేపలు, 15 వేల టన్నుల మంచినీటి రొయ్యల ఉత్పత్తి నమోదైంది. ఈ ఎగుమతుల కేంద్రం అందుబాటులోకి రావడంతో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లు లభించి మత్స్యకారులకు మెరుగైన ధరలు అందనున్నాయి. తెలంగాణ చేపలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు దక్కనుంది. ఈ కేంద్రంలో ఆధునిక శీతల గిడ్డంగులు, శుద్ధి యూనిట్లు, ప్యాకేజింగ్ కేంద్రాలు, శిక్షణా కేంద్రం, కస్టమ్స్ సదుపాయాలు, భారీ హోల్‌సేల్ మార్కెట్ వంటి అన్ని ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. సుమారు 2 వేల మంది వ్యాపారులు ఇక్కడ వ్యాపారం నిర్వహించే అవకాశం ఉండగా, లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకేజింగ్, రవాణా తదితర రంగాల్లో సుమారు 5 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు కేవలం చేపల మార్కెట్ మాత్రమే కాకుండా తెలంగాణ మత్స్య రంగాన్ని ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేసే అభివృద్ధి వేదికగా నిలవనుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించనుంది.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

### –ఆర్టీసీ, రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి): జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ, రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు, డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామారావు, పద్మనాభరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్, నాయకులు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

సిద్దిపేట,జూలై10(ప్రజాజ్యోతి): ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.

అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967